ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
బుధవారం 10 జనవరి 2024



# రాజకీయాలకు.. గుడ్ బై



- నిర్ణయించుకున్న ఎంపీ జయదేవ్
- త్వరలో పార్టీ శ్రేణులకు విందుతో వీడ్కోలు
- సీఎం జగన్ తీరుతో రాజకీయాలంటేనే విరక్తి
- హ్యాట్రిక్ కొట్టే అవకాశమున్నా పోటీకి విముఖత

గుంటూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలు నాకొద్దు.. పోటీ కూడా చేయను.. ఇక గుడ్‌బై.. అని గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో ప్రతిష్ఠాత్మకమైన విజయాన్ని సాధించిన జయదేవ్ రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలిగేందుకు నిర్ణయించుకున్నారని తెలిసింది. తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింతగా విస్తృతం చేసుకోవాలనే లక్ష్యంతో జయదేవ్ దానిపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకు రాజకీయాల నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, లోకేశ్‌తోనూ సన్నిహిత సంబంధాలు ఇన్నా ఎన్నికల్లో పోటీకి మాత్రం ససేమిరా అంటున్నారు. సంక్రాంతి పండుగ అనంతరం తల్లి అరుణతో గుంటూరు వచ్చి ఇన్నాళ్లు తమకు అండగా నిలిచిన పార్టీ శ్రేణులకు ఆతిథ్యం ఇచ్చి వీడ్కోలు చెప్పాలనే ఆలోచనలో జయదేవ్ ఉన్నారు. కొంతకాలం క్రితం వ్యాపార వ్యవహారాల్లో ఎదురైన ఒడిదుడుకుల మూలంగా అప్పటి నుంచి ఆయన పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు. అయితే ఎంపీ పదవికి మాత్రం న్యాయం చేస్తూ పార్లమెంటు సమావేశాల్లో పలు సమస్యలపై గళం వినిపిస్తూ వచ్చారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జగన్ ఎంపీ జయదేవ్‌పై పగబట్టి ఆయన పరిశ్రమలను దెబ్బతీసే ప్రయత్నం చేశారు. చిత్తూరు జిల్లాలో ఉన్న అమరరాజా గ్రూప్ సంస్థలపైకి వివిధ ప్రభుత్వ శాఖలను ఉసిగొల్పి లేనిపోని కేసులు నమోదు చేస్తామనే బెదిరింపులతో అనేక పర్యాయాలు విసిగించారు. ఆ చర్యలతో జయదేవ్ కుటుంబీకులు మనస్తాపానికి గురయ్యారు. ఒక దశలో ఈ రాష్ట్రం నుంచే పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరలించాలని నిర్ణయించుకున్నారు. జయదేవ్ ఆలోచనను తెలుసుకున్న తెలంగాణ, తమిళనాడు ముఖ్యమంత్రులు తమ రాష్ట్రానికి రావాలంటూ జయదేవ్‌ను ఆహ్వానించారు. పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామనే భరోసా ఇచ్చారు. అయితే తాము పుట్టి పెరిగిన తిరుపతి ప్రాంత ప్రజలకు ఉపాధి లేకుండా చేయాల్సి వస్తుందనే ఆలోచనతో తరలింపు ఆలోచన ఉపసంహరించుకుని కొత్తగా తలపెట్టిన పరిశ్రమ విస్తరణకు తెలంగాణను ఎంచుకున్నారు. అక్కడ పరిశ్రమ ఏర్పాటుతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి అపకీర్తి మూటకట్టుకుంది. ఆ తర్వాత కూడా వారిని ఏదో ఒక సాకుతో వేధిస్తూ వచ్చారు. ముఖ్యమంత్రి జగన్ తీరుతో ఎంపీ జయదేవ్‌కు రాజకీయాలంటేనే విరక్తి ఏర్పడింది.

## అనూహ్యంగా రాజకీయాల్లోకి..

వ్యాపారవేత్త అయిన గల్లా జయదేవ్ 2014 ఎన్నికల సమయంలో రాజకీయరంగ ప్రవేశం చేశారు. తన తాత రాజగోపాల్ నాయుడుకి సన్నిహితంగా ఉండే ఆచార్య రంగా ప్రాతినిథ్యం వహించిన గుంటూరు పార్లమెంటుపై ఉన్న మమకారంతోనే ఆయన అప్పట్లో పోటీకి ఈ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఈ పరిస్థితుల్లో అనూహ్యంగా ఆయన టీడీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగి విజయం సాధించి తొలిసారి చట్టసభలోకి అడుగు పెట్టారు. 2019 ఎన్నికల సమయంలో కూడా ఆయన గుంటూరు నుంచి పోటీ చేస్తారా, లేదా అనే ప్రచారం జరిగింది. అయితే ఎన్నికల సమయం ఆసన్నమయ్యేప్పటికి ఇక్కడ నుంచే పోటీ చేస్తానని జయదేవ్ స్వయంగా ప్రకటించి ఆ ప్రచారానికి తెరదించారు. ఆచార్య ఎన్జీ రంగా వంటి సీనియర్ పార్లమెంటేరియన్ ప్రాతినిథ్యం వహించిన గుంటూరును ఎట్టి పరిస్థితుల్లో వీడనని అప్పట్లో జయదేవ్ ప్రకటించారు. 2019 ఎన్నికల్లో తిరిగి టీడీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన జయదేవ్ వైసీపీ అభ్యర్థి మోదుగుల వేణుగోపాల్‌రెడ్డిని ఓడించి టీడీపీకి ప్రతిష్ఠాత్మకమైన విజయాన్ని చేకూర్చారు. విశేషమేమిటంటే ఆ ఎన్నికల్లో వైసీపీ గాలిలో టీడీపీ అభ్యర్థులు ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పరాజయం పాలైనప్పటికీ జయదేవ్ గెలిచి తన సత్తా చాటుకున్నారు.

# ఉత్తిపోతలే..


నకరికల్లు వద్ద గోదావరి జలాల ఎత్తి పోతల పథకానికి నాటి సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన శిలాఫలకం

- గోదావరి జలాలకి గ్రహణం
- నాలుగున్నరేళ్లుగా రూపాయి విదిల్చలేదు
- 10 లక్షల ఎకరాల సాగునీటి భరోసాకు గండి
- సాగర్ ఆయకట్టుకి వరప్రదాయినిలాంటి పథకం

### పేరు పెట్టి అటకెక్కించారు..

నాగార్జునసాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు తరలించేలా టీడీపీ ప్రభుత్వం రూపొందించిన ఎత్తిపోతల పథకానికి జగన్ ముఖ్యమంత్రి కాగానే తన తండ్రి వైఎస్ఆర్ పేరు పెట్టు కున్నారు. అలాగే ఈ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రూ.6,020 కోట్లు కేటాయించి నట్లు 2020లో ప్రభుత్వం ప్రకటించింది. రెండు ప్యాకెజీలలో పనులు చేపట్టేందుకు కాంట్రా క్టర్లకు కూడా అప్పగించినట్లు తెలిపింది. అయితే ఇది ఆచరణలో అమలు కాలేదు. ఈ పథకం నిర్మాణానికి భూసేకరణ ఎక్కడవేసిన గొంగడి అక్కడనే అన్న చందాన మారింది. దీంతో కాంట్రాక్టర్లు పనులను నిలిపి వేశారు. ఈ పథకాన్ని సీఎం జగన్ పూర్తిగా అటకెక్కించారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గోదావరి పెన్నా నదుల అనుసంధానంలో భాగంగా తొలిదశలో గోదావరి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టు తరలించేందుకు గత టీడీపీ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాన్ని రూపొందించింది. రూ.6020 కోట్ల అంచనాలతో ఈ పథకాన్ని రూపొందించారు. అమరావతి మండలం వైకుంఠపురం వద్ద కృష్ణానది నుంచి 66.59 కిలోమీటర్ల పొడువునా పైపులైన్ నిర్మించి సాగర్ కాల్వ 80వ మైలు వద్దకు గోదావరి నీటిని ఎత్తిపోతల ద్వారా తరలించేలా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు పథకాన్ని రూపొందించారు. 56.50 కిలోమీటర్లు గురు త్వాకర్షణ ద్వారా నీటిని తరలించాలని నిర్ణయిం చారు. 20 పంపుల ద్వారా 148.68 మీటర్ల ఎత్తుకు 10.09 కిలోమీటర్ల మేర నీటిని ఎత్తి పోయాల్సి ఉంటుంది. ఆయకట్టుకు 73 టీఎం సీల నీటిని సరఫరా చేసే సామర్థ్యంతో పథకాన్ని రూపొందించారు. ఈ పథకం పూర్తి చేయడం ద్వారా ఏడు వేల క్యూసెక్కుల నీటిని కుడి కాలువకు తరలించాలి. పనులకు టెండర్లు కూడా నిర్వహించారు. 3,437 ఎకరాల భూమి అవసర మవుతుందని అంచనా వేసి సర్వే కూడా పూర్తి చేశారు. భూసేకరణకు రూ.955 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. భూసేకరణ ప్రకటనను రెవెన్యూ శాఖ జారీ చేసింది. అమరావతి, పెదకూరపాడు, క్రోసూరు, రాజుపాలెం మండలాల గుండా నకరికల్లు మండలంలోని సాగర్ కుడి ప్రధాన కాల్వలో గోదావరి నీటిని కలుపుతారు. ఎత్తిపోతల పథకం పనులను రెండు ప్యాకేజీలుగా విభజించి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం అప్పగించింది. రూ.2281 కోట్లతో ఒక ప్యాకేజీ, రూ.2655 కోట్లతో రెండో ప్యాకేజీగా నిర్ణయించి ఇద్దరు కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చారు. అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు చేపట్ట లేదు. భూసేరణ ఇప్పట్లో జరిగే పరిస్థితులు కానరావడంలేదు. ఈ పథకాన్ని ప్రభుత్వం కొనసాగిస్తుందో లేదో అన్న సందేహాలు ఆయకట్టు రైతుల్లో నెలకున్నాయి. వైసీ పీ అధికారం చేపట్టిన ఈ నాలు గున్నరేళ్లలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. నిధుల కొరతతో ఈ పథకం నిర్మాణం నిలిచిపోయింది. ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఉంటే ఖరీఫ్, రబీలో పంటలు పండేవి. వర్షాభావం, సాగు నీటి కరువుతో లక్షలాది ఎకరాలు బీళ్లుగా మారాయి. సాగర్ ఆయకట్టు వరప్రదాయనిగా ఉన్న పథకం పనులు చేపట్టక పోవడం జగన్‌కి తమపై ఉన్న ప్రేమను తెలియ జేస్తోందని రైతులు అంటున్నారు. సాగర్ కుడి కాల్వ ఆయకట్టుకు వరప్రదాయనిగా నిలిచే పథకంపై ప్రభుత్వం శీతకన్ను వేయడంపై రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం గోదావరి జలాలను తరలించేందుకు చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయకపోవడంపై రైతులు ఆగ్రహంగా ఉన్నారు. ఎత్తిపోతల పథకానికి వైఎస్ఆర్ కరువు నివారణ పథకంగా సీఎం జగన్ పేరు మార్చారు. అయితే పనులకు నిధుల విడుదలను విస్మరించారు. ఈ పథకం పూర్తయితే ఆయకట్టులో సాగు చిత్రం పూర్తిగా మారేది.

### శాశ్వత పరిష్కారం.. పట్టించుకోలేదు

గుంటూరు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో తరచూ కరువు పరిస్థితులు నెలకుంటున్నాయి. వర్షాభావం, సాగు నీటి కరువు పరిస్థితుల్లో లక్షల ఎకరాలు బీళ్లుగా మారుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా గత టీడీపీ ప్రభుత్వం గోదావరి జలాల ఎత్తిపోతలను తెరపైకి తెచ్చింది. ఈ పథకం ద్వారా సాగర్ కుడి కాల్వకు గోదావరి జలాలను తీసుకొచ్చి సాగు, నీటి కష్టాలను తీర్చాలని ప్రణాళిక రూపొందించారు. గోదావరి జలాల తరలింపు పథకంతో ఆయా జిల్లాల్లోని సుమారు 10 లక్షల ఎకరాలకు గోదావరి జలాలు సరఫరా అవుతాయి. పట్టిసీమ పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు సరఫరా చేస్తుండటంతో ఆ ప్రాంతంలో రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడింది. ఇదే తరహాలో సాగర్ కుడి కాల్వ ఆయకట్టుకు కూడా గోదావరి జలాలతో మహర్దశ పట్టేది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన పథకాన్ని ప్రభుత్వం అటకెక్కించడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు.


నరసరావుపేట ప్రాంతంలో బీళ్లుగా మారిన పొలాలు

# ఉద్యమం.. ఉధృతం

- పట్టు వీడని అంగన్‌వాడీలు..
- ఎస్మా బేఖాతరు
- వ్యక్తిగత నోటీసుల జారీకి రంగం సిద్ధం

నరసరావుపేట, జనవరి 9 : ఎస్మా చట్టంతో బెదిరించినా అంగన్‌వాడీలు పట్టు వీడలేదు. విధుల్లో చేరే ప్రసక్తే లేదంటున్నారు. ఎస్మాతో పాటు మరో వైపు సమ్మెలో ఉన్న వారికి వ్యక్తిగత నోటీసులు జారీ చేసేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. ఇలా అన్ని విధాలుగా ప్రభుత్వం అంగన్‌వాడీల ఉద్యమాన్ని అణచివేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నా అదరక బెదరక నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. ఎక్కడికక్కడ అందోళనలు నిర్వహిస్తున్నారు. కనీస వేతనం, గ్రాడ్యుటీ ఇచ్చేదాకా నిరవధిక సమ్మెను విరమించేది లేదంటూ భీష్మించారు. పదకొండు డిమాండ్ల సాధన కోసం గత నెల 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. వీరి సమ్మె మంగళవారం నాటికి 29 రోజులైంది. మొదటి నుంచి వివిధ రూపాల్లో అందోళనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం మేకపోతు గంభీరాన్ని ప్రదర్శిస్తోంది. అంగన్‌వాడీల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి ఎస్మా అస్త్రాన్ని జీవో 2 ఆధారంగా ప్రభుత్వం ప్రయో గించినా ఆశించిన ఫలితం ఒనగూరలేదు. కొద్ది మంది కూడా విధుల్లో చేరినా అత్యధిక శాతం మంది మాత్రం సమస్యలు తీరేదాకా సమ్మె నుంచి వెనక్కి తగ్గేది లేదని చెప్పే శారు. విధుల్లో చేరని వారికి వ్యక్తిగత నోటీసులు ఇవ్వాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమ్మె ప్రారంభం నాటి నుంచి అనేక ఆంక్షలను అంగన్‌వాడీలకు విధించింది. కేంద్రాల తాళాలు బద్దలుగొట్టి వాటిని సచివాలయ సిబ్బందికి అప్పగించింది. అంతటితో ఆగక ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది. అఖరు అస్త్రంగా నోటీసులు జారీ చేపట్టినా అంగన్ వాడీలు ఉద్యమాన్ని ఉధృతంగానే కొన సాగిస్తున్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా అందోళనలు నిర్వ హించారు. నిరాహార దీక్షలు, ప్రదర్శనలు, మానవహారాలు, రాస్తారోకోలు, ధర్నాలతో హోరెత్తించారు.


అంగన్‌వాడీలకు మద్దతుగా రాస్తారోకో చేస్తున్న ప్రజాసంఘాల నేతలు

### నరసరావుపేటలో ప్రజాసంఘాల నేతలు అరెస్టు

నరసరావుపేట స్టేషన్‌రోడ్డులో అంగన్‌వాడీల నిరాహార దీక్షల శిబిరాన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం వారికి మద్దతుగా అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో రాస్తారోకో చేపట్టారు. అందోళనలో పాల్గొన్న వారిని పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని నినదించారు. జీవో 2ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నేతల అరెస్టును ఖండిస్తూ అంగన్‌వాడీలు దీక్షా శిబిరం వద్ద మానవహారం నిర్మించి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.


వినుకొండలో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# ఈ-క్రాప్ మాయ

**పత్తి సాగు చేయకున్నా నమోదు**

- క్వింటాకు రూ.200 ఇస్తున్న వ్యాపారులు
- రైతులను మభ్య పెట్టి ఆర్బీకేల్లో నమోదు
- వారి పేరుతో సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయాలు
- చెయ్యి మార్చి లబ్ధి పొందుతున్న వ్యాపారులు

పిడుగురాళ్ల, జనవరి 9: వారు పత్తి సాగు చేయలేదు.. కానీ ఈ క్రాప్‌లో మాత్రం నమోదయ్యారు. పత్తి వ్యాపారులు, అధికారులు కలిసి రైతులను మభ్యపెట్టి వారి పేరుతో ఈ క్రాప్‌లో నమోదు చేశారు. పత్తి పంటను సాగు చేస్తున్నట్లు ఈ-క్రాప్‌లో నమోదైతేనే సీసీఐ కేంద్రాల్లో విక్రయించే అవకాశం ఉంది. దీంతో సీసీఐ బయ్యర్లు, మరికొంతమంది వ్యాపారులు రంగంలోకి దిగి పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లో పరిచయం ఉన్న రైతులను మభ్య పెట్టి వారి ఆధార్‌లు సేకరించి ఈ-క్రాప్‌లో నమోదు చేశారు. తాము కొనుగోలు చేసిన పత్తిని ఈ క్రాప్ తాము నమోదు చేయించిన రైతుల పేరుతో సీసీఐ కేంద్రాల్లో బయర్లు, వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఇందుకుగాను ఆయా రైతులకు క్వింటాకు రూ.200 చొప్పున అందజేస్తున్నారు. రైతు ఏ పంట వేశాడో చూడకుండానే దగ్గరలో ఉన్న పొలాల వద్ద తీసిన ఫొటోను అప్‌లోడు చేసి పత్తి సాగు చేసినట్లు రైతుల పేర్లను ఈ-క్రాప్‌లో వ్యవసాయ అధికారులు నమోదు చేశారు. వాస్తవానికి మాచవరంలో కొందరు రైతులు పత్తి సాగు చేయకపోయినా ఈ-క్రాప్‌లో పత్తి సాగు చేసినట్లు నమోదు చేశారు. ఇలా నమోదైన వారి పేరుతో వ్యాపారులు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసిన పత్తిని సీసీఐ కేంద్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.


గోవిందాపురంలో పత్తిని లోడుచేస్తున్న కూలీలు

### రైతులొస్తే కొర్రీలు..

సాగు చేసిన రైతులునేరుగా సీసీఐ కేంద్రాలకు పత్తిని తీసుకొస్తే అక్కడి అధికారులు, బయ్యర్లు సవాలక్ష కొర్రీలు వేస్తున్నారు. ధర తగ్గించడంతో పాటు క్వింటాకు 5 నుంచి 10 కేజీల తరుగు తీసిస్తామని నిబంధనలు పెడుతున్నారు. వీటన్నింటికీ సరే అన్నా నగదు ఖాతాలో ఎప్పుడు పడుతుందో తెలియదు. ఈ కొర్రీలతో రైతులు అందినకాడికి వ్యాపారులకే పత్తిని విక్రయిస్తున్నారు. పిడుగురాళ్ల, బ్రాహ్మణపల్లి సమీపంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు స్పిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేసినా రైతులు ఎవరూ ఆ దరిదాపులకే వెళ్లడం లేదు. గ్రామాల్లో పత్తి కొనుగోలుకు దళారులు, వ్యాపారులు మొగ్గుచూపుతున్నారు. గ్రామాల్లో క్వింటా పత్తి ధర రూ.6 వేలకు రైతుల వద్ద కొనుగోలు చేసిన వ్యాపారులు కొందరు చెయ్యి మార్చి క్వింటాకు రూ.వెయ్యి అదనపు లాభం పొందుతున్నారు. గ్రామాల్లో క్వింటా రూ.6 వేలకు కొనుగోలు చేసి వ్యాపారులు సీసీఐ కేంద్రాల్లో రూ.7,200 వరకు విక్రయించుకుంటున్నారు.

### గుంటూరులో.. గుంటూరు కారం

గుంటూరు కారం సినిమాప్రీ రిలీజ్ వేడుక మంగళవారం గుంటూరు సమీపంలోని పెదకాకాని వద్ద సందడి చేసింది. నంబూరు రోడ్డు వద్ద సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ జరిగింది. పెద్దసంఖ్యలో అభిమానులు హాజరుకాగా హీరో మహేష్‌బాబు, హీరోయిన్లు శ్రీలీల, మీనాక్షిచౌదరి, నిర్మాత రాధాకృష్ణ(చిన్నబాబు), దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌లతో పాటు దిల్‌రాజు ఇతర అగ్రశ్రేణి నటులంతా పాల్గొన్నారు.

- పెదకాకాని



# ఎన్నికలకు సన్నద్ధం కండి

- ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు రాకూడదు
- కలెక్టర్, ఎస్పీలకు సీఈసీ బృందం ఆదేశాలు

గుంటూరు, బాపట్ల, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య కమిషనర్ రాజీవ్‌కుమార్ కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. అధికార యంత్రాంగాన్ని ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు సీఈసీ కేంద్ర ఎన్నికల కమిషనర్లు, రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారితో కలిసి మంగళవారం విజయవాడలోని నోవాటెల్‌లో సమీక్ష నిర్వహించారు. సవరణ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి డిసెంబరు 9 వరకు వచ్చిన అభ్యంతరాలు వాటి పరిష్కారం కోసం తీసుకున్న చర్యలపై కలెక్టర్లు సమగ్రంగా సీఈవో బృందానికి వివరించినట్లు సమాచారం. గుంటూరు జిల్లాలో ఎస్ఎస్ఆర్ కార్యకలాపాలు, ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఈసీకి నివేదించారు. ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ ప్రక్రియ గురించి వివరిస్తూ ఈసీ ఆదేశాల మేరకు ప్రతీ వారం క్రమం తప్పకుండా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అన్ని వివరాలను వారికి అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సీఈసీ మాట్లాడుతూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛీకరించిన తుది ఓటర్ల జాబితాను ప్రచురించాలన్నారు. వాటిపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఈసీ మార్గదర్శకాల మేరకు అధికారుల బదిలీల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షకు గుంటూరు కలెక్టర్‌తో పాటు ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, పల్నాడు కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్ రెడ్డిలు హాజరయ్యారు. బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ వివిధ అంశాలపై సీఈసీకి సమగ్ర నివేదిక ఇచ్చినట్లు సమాచారం.


సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు

### ఫాం 7 దుర్వినియోగంపై ఆరా

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై సీఈసీ బృందం సమీక్షించింది. పర్చూరు లో వేల సంఖ్యలో ఫాం 7 దరఖాస్తుల దుర్వినియోగంపై చర్చించినట్లు సమాచారం. ఫాం7 దుర్వినియోగం చేసిన వారిపై కేసులు నమోదు చేసిన అంశాన్ని బాపట్ల కలెక్టర్,ఎస్పీలు సీఈసీ బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఫాం7 విషయంలో అవకతవకలకు పాల్పడిన వారిపై నమోదు చేసిన కేసుల విషయంలో తదుపరి పురోగతి ఏమిటన్న దానిపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బృందం సమీక్షలో విపక్షాలు గతంలో ఇచ్చిన ఫిర్యాదులను దగ్గర పెట్టుకుని వాటిపై ఏం చర్యలు తీసుకున్నారో ఒకదాని వెంట ఒకటి అడిగినట్లు తెలుస్తోంది.



మందడం రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న రైతులు

# దోచుకోవటం తప్ప అభివృద్ధి లేదు

**● పాలకుల సొంత ప్రయోజనాల కోసమే విశాఖకు రాజధాని**

**● 1484 వ రోజుకు రైతుల ఆందోళనలు**

తుళ్ళూరు, జనవరి 9: అంతటా దోచుకోవటం తప్పితే అభివృద్ధి ఎక్కడా కనిపించటం లేదని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలిచ్చిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు మంగళవారం నాటికి 1484వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుండి పలువురు మాట్లాడుతూ పాలకుల సొంత ప్రయోజనాల కోసమే రాజధాని విశాఖ అని పాట పాడుతున్నారన్నారు. అక్కడ జరిగిన వైసీపీ నేతల ఇన్‌సైడర్ ట్రేడింగ్‌ని బయటకు తీయాలన్నారు. అభివృద్ధి కోసం పరితపించే వారైతే ప్రత్యేక హోదా ఎందుకు తీసుకురాలేదన్నారు. దాన్ని వదిలేసి మూడు రాజధానులని మభ్య పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా మూడుముక్కల ఆటను కట్టిపెట్టాలన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అమరావతి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. రైతులకు కౌలు చెల్లించకుండా తమ జీవితాలను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు ప్రజలకు మంచి చేయటం అంటే ఇదేనా.. అని ప్రశ్నించారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు కొనసాగుతున్నాయి.

## 436 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, జనవరి 9: స్థానిక పసుపుమార్కెట్ యార్డులో మంగళవారం జరిగిన వేలంలో 436 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.8600 గరిష్ఠధర రూ.10,100 మోడల్‌ధర రూ.9,300 పలికాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.8600 గరిష్ఠధర రూ.9,750 మోడల్‌ధర రూ.9,200పలికాయి.





**ఉద్యోగావకాశాలు**

➺ గుంటూరు కొత్తపేటలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఫాస్ట్‌గా టైపింగ్ చేయగల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥ 9885690202. AJG-166889

➺ Wanted Sales executives for NEXA Car showroom in Guntur. Experience/ Fresher Sales can apply. Cont:9100787054 AAA-8623

➺ డిటిపి ఆపరేటర్ కావలెను. పేజ్ మేకర్ తెలిసి ఉండవలెను. తెలుగు టైప్ చేయుట రావలెను. అనుభవం అనుసరించి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర. యస్. బాలచందర్, సర్వేయర్స్ అసోషియేషన్ బిల్డింగ్, డి.టి.డి.సి. ప్రక్కన, ఆర్.డి.ఓ. ఆఫీస్ రోడ్, గుంటూరు: 9848968889. AJG-166980

➺ కావలెను : గుంటూరు, నల్లపాడు రోడ్డులో గల శ్రీనాగసాయి మందిర్‌లో స్వామి వారికి అర్చనాది కైంకర్యములు చేయుటకు అర్చకులు కావలెను. స్వామి వారికి మహానైవేద్యము, ప్రసాదము వండుటకు వంట మనిషి (బ్రాహ్మణులు) కావలెను. వసతి మరియు మంచి జీతము ఇవ్వబడును. వ్యక్తిగతముగా సంప్రదించవలెను. యస్. బాలచందర్, సర్వేయర్స్ అసోషియేషన్ బిల్డింగ్ డి.టి.డి.సి. ప్రక్కన, ఆర్.డి.ఓ. ఆఫీస్ రోడ్, గుంటూరు: 98489 68889. AJG-166979

➺ ప్రముఖ Govt. బ్యాంకింగ్ సంస్థలోని ఏజెన్సీ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను (గుంటూరు, తెనాలి, బాపట్ల, నరసరావుపేట, సత్తెనపల్లి ఏరియా వారికి ప్రాధాన్యత) Ph : 90303 57576. SPA-4954

➺ గుంటూరులోని ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలో ఆఫీసు మరియు సిస్టమ్ వర్క్ చేయుటకు ఇంటర్ ఉత్తీర్ణత కలిగిన వివాహిత మహిళలు కావలెను. సెల్ : 90309 93895 AJB-1290

**PLOT FOR SALE**

➺ రాజధాని అమరావతి సమీపంలో తాడికొండ అడ్డ రోడ్డు దగ్గర CRDA అనుమతి కలిగిన కొత్త వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర॥ 9949342563. LA-3115

➺ గోరంట్ల పంచాయితీ ఆఫీసు ఎదురు లైను ఇళ్ళ మధ్య 450 చ.గ.స్థలం మొత్తంగా గాని , విడివిడిగా గాని అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9392589423. AAA-8442

➺ గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్ల నందు అమరావతిరోడ్డుకి దగ్గరగా అపార్ట్‌మెంట్స్ దగ్గరలో 632 చ.గ. స్థలం. విడివిడిగా గాని, మొత్తంగా గాని డెవలప్‌మెంటుకూగాని, అమ్మకమునకు గాని కలదు. 200 చ.గ. ఉడా అప్రూవల్ కలిగిన ప్లాట్లు బ్యాంకు లోను సౌకర్యంతో అమ్మకమునకు కలవు. సంక్రాంతి సందర్భంగా రిజిస్ట్రేషను ఫ్రీ. సంప్ర॥9515714607 AAA-8441

**గోల్డ్ ఫైనాన్స్**

➺ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. క్యారెట్‌కు బెస్ట్ రేటు. స్పాట్ క్యాష్ సెల్ : 77801 13535 AJB-181855

**బంగారం కొనబడును**

➺ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999 AJB-181857

**బిజినెస్ ఆఫర్**

➺ TRADING SECTOR లో పెట్టుబడి పెట్టండి, వారం వారం మంచి ఆదాయం పొందండి లేదా ట్రేడింగ్ నేర్చుకోండి. మంచి ఆదాయం సంపాదించుకోండి. ఫోన్ : 9398072799. SAAA-677

**పోయినవి**

➺ అయితా కృష్ణకుమారి W/o అయితా వెంకట సత్యపుల్లారావు గుంటూరు సిటీ కొత్తపేట కాపురస్తులకు చెందిన దస్తావేజు నెంబరు 12965/1981 కి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్లు లాడ్జీ సెంటర్ జిరాక్స్ షాపు వద్ద పోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు పై అడ్రస్‌కు పంపగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్ర॥ 98484 02840 AJG-184031

**వరుడు కావలెను**


➺ యాదవ / 24 / 5'3 / B.Tech / Red / అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. అన్ని కులాల వారి పెండ్లి సంబంధాలు కొరకు సంప్ర॥ తోట రవినాయుడు (టీచర్), మధువర్షిణి మ్యారేజస్, సెల్: 93921 92193 AJO-170470

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

**సదా మీ సేవలో**



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

| | |
|---|---|
| గుంటూరు 1 టౌన్ | 97036 18725 |
| గుంటూరు 2 టౌన్ | 99854 01056 |
| తెనాలి | 99854 11202 |
| నరసరావుపేట | 99854 11206 |
| బాపట్ల | 99663 35084 |
| పిడుగురాళ్ళ | 93909 05725 |
| మంగళగిరి | 93986 73618 |
| అమరావతి | 95027 86195 |
| పొన్నూరు | 97042 99094 |
| రేపల్లె | 99854 12254 |
| చిలకలూరిపేట | 99639 84109 |
| వినుకొండ | 99662 50266 |
| మాచర్ల | 88861 19952 |
| సత్తెనపల్లి | 91103 23914 |
| ప్రత్తిపాడు | 63004 34285 |

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్


# ఆగని శాంపిల్, మచ్చు కాయలు

**● నిఘా బృందాలు ఏర్పాటు చేసి సీజ్ చేయాలని మార్కెటింగ్ జేడీ ఆదేశాలు**

గుంటూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డులో రైతులు తీసుకొచ్చిన మిర్చిటిక్కీలలో నుంచి శాంపిల్, మచ్చు కాయలు తీయడం ఆగడం లేదు. గత నెలలో ఛైర్మన్ రాజనారాయణ వద్ద జరిగిన చర్చల్లో ఇకపై మచ్చు, శాంపిల్ కాయలు తీయబోమని ఎగుమతిదారులు, దిగుమతిదారులు, వివిధ ముఠాకార్మికుల యూనియన్ల నాయకులు హామీ ఇచ్చి ఇప్పుడు సీజన్ ప్రారంభం కావడంతో మాట తప్పుతున్నారు. ఎగుమతిదారుల వద్ద పని చేసే గుమాస్తాలు ఒక్కో లాట్ నుంచి కనీసం రెండు నుంచి నాలుగు కేజీల వరకు మిరపకాయలను శాంపిల్ పేరుతో తీస్తున్నారు. వాటిని సెక్యూరిటీ సిబ్బంది కంటపడకుండా వాహనాల్లో పెట్టుకొని మిర్చియార్డు గేటు దాటిస్తూ బయట విక్రయించి లాభపడుతున్నారు. దీనిపై పాలకవర్గ సభ్యులు ఆరా తీయగా ఒక సీజన్‌లో కొంతమంది ఎక్స్‌పోర్టర్ల గుమాస్తాలు తీసే శాంపిల్ కాయలు విక్రయిస్తే ఒక లగ్జరీ కారునే కొనుగోలు చేయొచ్చని తెలియడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు. మచ్చు, శాంపిల్ కాయలు తీయడం ఆగలేదని మార్కెటింగ్ జేడీ కాకుమాను శ్రీనివాసరావు దృష్టికి వెళ్లడంతో ఆయన మంగళవారం నుంచి యార్డులో ప్రతీ ఒక్క షెడ్డుకి మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్, డీఈవో, సెక్యూరిటీ గార్డు, పోలీసులతో నిఘా బృందాలను ఏర్పాటు చేశారు.



మిర్చియార్డులో అధికారులు సీజ్ చేసిన మచ్చు, శాంపిల్ మిరపకాయలు

**ట్రేడింగ్ సమయంలో ఒక ధర... ఆ తర్వాత తగ్గింపు**

రైతులు తీసుకొచ్చిన మిరపకాయలను కమీషన్ వ్యాపారస్థులు వారికి కేటాయించిన షెడ్డులలో ప్రదర్శనకు పెడతారు. వాటిని చూసే ఎక్స్‌పోర్టర్లు ఫలాన ధరకు కొనుగోలు చేస్తామని చెబుతారు. అందుకు రైతు అంగీకరిస్తే ట్రేడింగ్ ముగుస్తుంది. అయితే ఆ తర్వాత ఎగుమతిదారుల గుమాస్తాలు వచ్చి లాట్‌ల నుంచి శాంపిల్స్ తీస్తున్నారు. సరుకు నాణ్యత లేదని ధర తగ్గిస్తున్నారు. లేకుంటే తమకు అవసరం లేదని చెబుతున్నారు. దాంతో రైతులు మరుసటి రోజు వరకు వేచి ఉండలేక ఇష్టం లేకపోయినా తక్కువ నగదుని తీసుకొని వెళుతున్నారు. వీటిపై ఫిర్యాదులు రావడంతో మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు మంగళవారం ఏడీ మార్కెటింగ్ రాజబాబు, ఇతర సిబ్బందితో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా మచ్చు, శాంపిల్ కాయలు తీసుకెళుతున్న వారి వద్ద వాటిని సీజ్ చేశారు.

# ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధే లక్ష్యం

**● జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా**

గుంటూరు సిటీ, జనవరి 9: అన్ని వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధే లక్ష్యం గా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (జీపీడీపీ) ఉండాలని జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అన్నారు. గ్రామ, మండల, జిల్లా అభివృద్ధి ప్రణాళికలను 2024-25 సంవత్సరం తయారు చేయడానికిగాను రెండు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ఆరంభమైంది. జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగంలోని 243జి ఆర్టికల్ ప్రకారం స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు కల్పించిన ఉద్దేశాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. జడ్పీ సీఈవో మోహనరావు మాట్లాడుతూ ప్రజా ప్రణాళిక ఉద్యమం ద్వారా అన్ని శాఖల సహకారంతో అన్ని అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి పంచాయతీరాజ్ సంస్థలలో ప్రణాళికలు పూర్తి చేయవలసినదిగా అధికారులను కోరారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారులు కె.శ్రీదేవి, భాస్కర్‌రెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. శిక్షణ ఏర్పాట్లను జడ్పీ అకౌంట్స్ అధికారి జి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, సీఈఓ మోహనరావు

# రైతుల అవసరాలే ప్రాధాన్యం

**● వీసీ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి**

లాంఫాం(తాడికొండ), జనవరి 9: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతుల అవసరాలే ప్రాధాన్యంగా పనిచేస్తుందని వీసీ డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మీదేవి పేర్కొన్నారు. మంగళవారం లాంఫాంలోని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో రెండురోజుల పాటు జరగనున్న 53వ పరిశోధనా, విస్తరణ సలహా మండలి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వివిధ వాతావరణ పరిస్థితులు, ప్రధానమైన పురుగులు, తెగుళ్ల తట్టుకునేలా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారన్నారు. 2022 సంవత్సరంలో అధిక దిగుబడి నిచ్చే 15 నూతన వంగడాలు, 2023లో 19 నూతన వంగడాలను రాష్ట్ర జాతీయస్థాయిలో విడుదల చేశారన్నారు. వ్యవసాయ రంగంలో ఎప్పటికప్పుడు వచ్చే సమస్యలు గుర్తిస్తూ తగు పరిష్కారాలు ఇవ్వటం జరుగుతోందన్నారు. అగ్రిమిషన్ వైస్‌ఛైర్మన్ డాక్టర్ ఎంవీఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ ఆహార భద్రత దిశగా రసాయన ఎరువులను ఉపయోగించి దాదాపు మూడు రెట్లు దిగుబడి స్థాయిని పెంచాంగానీ రైతు నికర లాభం తగ్గిందన్నారు. వరిలో ఆహార సమృద్ధిని సాధించాం కానీ, ఇప్పటికీ నూనెగింజలు, అపరాలలో సమృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్తమ ప్రాంతీయ పరిశోధనా స్థానాలుగా తిరుపతి, లాంఫాంలు మొదటి, రెండు స్థానాల్లో నిలిచాయి. ఉత్తమ వ్యవసాయ పరిశోధన స్థానాలుగా ఏఆర్ఎస్ నెల్లూరు, ఏఆర్ఎస్ విజయనగరంలు ఎన్నికయ్యాయి. ఉత్తమ కృషి విజ్ఞానకేంద్రాలుగా కేవీకే రస్తకుంటుబాయి, దర్శిలను ఎంపిక చేశారు. ఉత్తమ ఏరువాక కేంద్రాలుగా విజయనగరం, చిత్తూరులను గుర్తించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ అడ్వైజర్ బత్తుల బ్రహ్మానందరెడ్డి, పాలవర్గసభ్యులు కోదండరామిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సాయిలక్ష్మీ, కోటేశ్వరమ్మ, చింత ఈశ్వరరావు, మురళీధరరెడ్డి, డాక్టర్ ఎం.ఎస్.చైతన్యకుమారి, డాక్టర్ గురుమూర్తి, డాక్టర్ వీ రాఘవరెడ్డి, డాక్టర్ ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పరిశోధన ప్రతులను ఆవిష్కరిస్తున్న వీసీ, అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్

# అట్టహాసంగా ప్రారంభమైన ఎంపీఎల్-2

**● తొలిరోజు సందడిగా క్రికెట్ లీగ్ పోటీలు ● హాజరైన తెనాలి శ్రావణ్‌కుమార్, ఎంఎస్ రాజు**

మంగళగిరి సిటీ, జనవరి 9: మంగళగిరిలో ఎంపీఎల్-2 క్రికెట్ టోర్నీ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల 9 నుంచి 28వ తేదీ వరకు క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నారు. పట్టణంలోని జాతీయరహదారి వెంబడి నారా లోకేశ్ క్రీడాప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో లీగ్ దశ పోటీలను టీడీపీ గుంటూరు పార్లమెంటు అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి నసీర్‌అహ్మద్, ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహించకుండా మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్నదని ధ్వజమెత్తారు. నసీర్‌అహ్మద్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో క్రీడామైదానాలను ఏర్పాటు చేసి అనేక క్రికెట్, వాలీబాల్ టోర్నీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎంఎస్ రాజు మాట్లాడుతూ యువతలో క్రీడానైపుణ్యాలను వెలికి తీసేందుకు ఎంపీఎల్ నిర్వహించడం అభినందనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వం క్రీడా మైదానాలను ప్రైవేటువ్యక్తుల పరం చేస్తుంటే.. మంగళగిరిలో లోకేశ్ ప్రైవేటు వ్యక్తులను సమన్వయపరిచి క్రీడామైదానాలను ఏర్పాటుచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, మండల అధ్యక్షుడు తోట పార్థసారధి, తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, మండల అధ్యక్షుడు అమరా సుబ్బారావు, దుగ్గిరాల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, నియోజకవర్గ టీడీపీ, జనసేన నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శ్రావణ్‌కుమార్, ఎంఎస్ రాజు తదితరులు

# బైజూస్ ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేసుకోవాలి

**● బైజూస్ కార్యాలయం ఎదుట యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ నేతల నిరసన ధర్నా**

**● నాయకులు స్టేషన్‌కు తరలింపు.. విడుదల**

గుంటూరు, జనవరి 9: బైజూస్ కంటెంట్ పేరుతో పేద విద్యా ర్థుల తల్లిదండ్రుల నుంచి రూ.లక్షలు వసూలు చేస్తున్న ఆ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాన్ని రద్దుచేసుకోవాలని యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. అరండల్‌పేటలోనున్న బైజూస్ కార్యాలయం ఎదుట యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నేతలు నూనె పవన్‌తేజ, చార్లెస్ ప్రదీప్, షేక్ మహమూద్, తిరుమలరావు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్‌కరీం పలువురు నాయకులు బైఠాయించి నిరసన ధర్నాచేశారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె పవన్‌తేజ మాట్లాడుతూ బైజూస్‌తో రూ.3500కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసుకోవాలని డిమాండ్ చేశారు. మనీ లాండరింగ్ కేసులు, ఈడీ కేసులు ఎదుర్కొంటున్న బైజూస్‌కి ఇంత పెద్దమొత్తంలో కాంట్రాక్టుని అప్పగించటం అంటే ప్రభుత్వంలో జరిగే అవినీతిలో భాగంగానే ఈ ఒప్పందం జరిగిందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఒప్పందాన్ని రద్దుచేసుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ కరీం మాట్లాడుతూ దివాళాకు సిద్ధంగా ఉన్న బైజూస్‌ను కాపాడేందుకు సీఎం జగన్ తాపత్రయపడుతున్నారు తప్ప, విద్యార్థులకోసం కాదన్నారు. ధర్నాచేస్తున్న నాయకులను పోలీసులు అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించి అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.



బైజూస్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు

## కంపెనీ సెక్రటరీ కోర్సుతో మెరుగైన అవకాశాలు

గుంటూరు(తూర్పు), జనవరి 9: కంపెనీ సెక్రటరీ కోర్సుతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ది ఇన్‌స్టిట్యూట్ కంపెనీ సెక్రటరీ అమరావతి చాప్టర్ ఛైర్మన్ సోము శివరామకృష్ణ తెలిపారు మంగళవారం అరండల్‌పేటలో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో, ది ఇన్‌స్టిట్యూట్ చాప్టర్, ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ ఎకౌంటెంట్స్ ఆఫ్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీ ఇండియా (ఐసీపీఎస్) సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ టాక్సేసన్, ఎంఎస్ఎంఇ డైనమిక్స్, లేటెస్ట్ అమెండెమెంట్స్ ఇన్ కంపెనీస్ యాక్ట్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ, జాతీయ అధ్యక్షుడు సీఎస్ మనీషాగుప్తా మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో నిలదొక్కుకోవాలంటే కంపెనీ సెక్రటరీ కోర్సు ఎంచుకోవాలన్నారు.

## గ్రామస్థాయి నాయకులపై బైండోవర్ కేసులు

**8 గ్రామాలు.. 227మంది బైండోవర్**

యడ్లపాడు, జనవరి 9: ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడంతోపాటు అల్లర్లకు పాల్పడేవారిని, పాత కేసులు ఉన్నవారిని పోలీసులు గుర్తించి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. మండలంలో 22 గ్రామాలు ఉండగా సోమవారం 5 గ్రామాలలోని ఇరు పార్టీలకు చెందిన 156మందిపై, మంగళవారం 2 గ్రామాల్లోని 71 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. టీడీపీ, వైసీపీ నాయకులపై నమోదైన బైండోవర్ కేసుల వివరాలు గ్రామాల వారీగా.. మైదవోలులో టీడీపీ 21, వైసీపీ 21, కారుచోల టీడీపీ 15, వైసీపీ 15, గుత్తావారిపాలెం టీడీపీ 4, వైసీపీ 4, సొలస టీడీపీ 7, వైసీపీ(భాస్కర్‌రెడ్డి వర్గం) 7, వైసీపీ(బీవీ రెడ్డి వర్గం) 7, ఉన్నవ టీడీపీ 16, వైసీపీ 15, పుట్టకోట టీడీపీ 12, వైసీపీ 12, చెంఘీజ్‌ఖాన్‌పేట టీడీపీ 10, వైసీపీ 10, యడ్లపాడు టీడీపీ 26, వైసీపీ 25మందిపై బైండోవర్ కేసులు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

## గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 76,495 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 73,895 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. యార్డు ఆవరణలో 40,355 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఇలా నమోదయ్యాయి..

| వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర | వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర |
|---|---|---|---|---|---|
| **నాన్ ఏసీ కామన్ వెరైటీ** | | | తెల్లకాయలు | 5000 | 13000 |
| 334 | 9500 | 21000 | **ఏసీ కామన్ వెరైటీ** | | |
| నెంబరు. 5 | 12000 | 19000 | 334 | 14000 | 20000 |
| 273 | 10000 | 17000 | నెంబరు. 5 | 11000 | 11000 |
| 341 | 9000 | 19500 | 273 | -- | -- |
| 4884 | 11000 | 17500 | 341 | 10000 | 16500 |
| సూపర్ 10 | -- | -- | **ఏసీ స్పెషల్ వెరైటీ** | | |
| **నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ** | | | తేజ | 9500 | 22000 |
| తేజ | 8000 | 22000 | బ్యాడిగి | 11000 | 19000 |
| బ్యాడిగి | 9000 | 21000 | దేవనూరుడీలక్స్ | -- | -- |
| దేవనూరుడీలక్స్ | 10000 | 19000 | తెల్లకాయలు | 6000 | 11000 |



జయహో బీసీ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ, డాక్టర్ చదలవాడ, డాక్టర్ కడియాల తదితరులు

## 175 నియోజకవర్గాలు.. 962 మండలాల్లో

# జయహో బీసీ సదస్సులు

**● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు**

నరసరావుపేట టౌన్, జనవరి 9: రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో, 962 మండలాలలో జయహో బీసీ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించిందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం నరసరావుపేట టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. జయహో బీసీ పుస్తకాలను ఆవిష్కరించి, అనంతరం బీసీ రథాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ 40 రోజులపాటు ఈ సదస్సులు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుతామన్నారు. ఈ సదస్సుల ద్వారా గత నాలుగున్నరేళ్లుగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు జరిగిన అన్యాయం గురించి ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 74మంది బీసీలను హత్యలు చేశారని, 5వేల మందికి పైగా బీసీలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారన్నారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులు రూ.75,760కోట్లు దారిమళ్లించారన్నారు. చంద్రబాబునాయుడు స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ 34శాతానికి పెంచారన్నారు. వైసీపీ ప్రభుత్వం దానిని 24శాతానికి తగ్గించిందన్నారు. 30 బీసీ సంక్షేమ పథకాలు జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం ఆపేశారన్నారు. పేరుకు 56 కార్పొరేషన్‌లు పెట్టి ఏ ఒక్కదానికి కూర్చోడానికి కుర్చీలు, ఒక్క రుణం ఇవ్వలేదన్నారు. నామినేటెడ్ పదవులు 90శాతం సొంతవర్గానికి, కులానికే ఇచ్చారన్నారు. ప్రభుత్వ సలహాదారుల్లో ఒక్కరైనా బీసీలున్నారా అని ప్రశ్నించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ పల్నాడులో 26మంది బీసీలను వైసీపీ గుండాలు హత్య చేశారన్నారు. 360మంది మీద అక్రమ కేసులు, గంజాయి కేసులు పెట్టారన్నారు. సమావేశంలో గుంటుపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయుడు రాంబాబు, మాజీ ఎంపీపీ కడియం కోటిసుబ్బారావు, డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించిన జగన్

పెదకూరపాడు, జనవరి 9: బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించిన బీసీల ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో త్వరలో జరగబోయే జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా నాలుగు సంవత్సరాల పాలనలో బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా కుంగదీశారన్నారు. బీసీల సంక్షేమ పథకాలను రద్దుచేసి రూ.75వేల కోట్ల బీసీ నిధులను దారి మళ్ళించారని మండిపడ్డారు. మరోసారి మోసం చేసేందుకు వైసీపీ బీసీ మంత్రులు, నేతలతో జగన్ సమావేశం నిర్వహించి వారితో అబద్ధపు ప్రకటనలు చేయించారని తెలిపారు. స్థానిక సంస్థల్లో పది శాతం రిజర్వేషన్‌లు తగ్గించి రాజ్యాంగబద్ధ పదవులను బీసీలకు దూరం చేశారని, బీసీల అసైన్డ్ భూములు 8వేల ఎకరాలు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారన్నారు. విదేశీ విద్య, పెళ్ళి కానుకలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేయటం, 13 బీసీ భవనాలను, 1187 బీసీ కమ్యూనిటీ భవనాలను నిలిపివేసిన ద్రోహి జగన్ అన్నారు. బీసీ సాధికారితను, ఆదరణ పథకాన్ని మంట గలిపారన్నారు. జీవో నెం.217తో మత్స్యకారుల వృత్తికి ఉరితాడు బిగించారని, పేరుకు మాత్రమే 56 కార్పొరేషన్‌లు పెట్టి వాటికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు అర్తిమళ్ళ రమేష్, నల్లమేకల వెంకటేశ్వర్లు, నందిగామ ఆశీర్వాదం, మద్దిరాల గంగాధర్, గుడిపాడు బాషా, నల్లమేకల లక్ష్మీనారాయణ, గాదె సూర్యనారాయణ, మోదుగుల చంద్రశేఖర్, ఓర్సు ఆనంద్, బలుసుపాడు చిరంజీవి, పోకా వెంకటరావు, బత్తుల శ్రీను, వల్లాల వెంకటేశ్వరరావు, దూళ్ళ సాంబశివరావు, కోరంపల్లి నరేంద్రబాబు, శివరాత్రి పెద శ్రీను, పి.రామయ్య, ఆల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.65 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

**బ్రాయిలర్ ధరలు**

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 90, 99, 108 |
| చికెన్ విత్ స్కిన్ | 174.00 |
| చికెన్ స్కిన్ లెస్ | 184.00 |


**సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్**

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

**SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన**

రుణగ్రహీతలు/హామీదారులు : నం 1) శ్రీ తోట రమేష్ బాబు, తండ్రి తోట వెంకటేశ్వర్లు, డి.నం.2-81, 10వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట హెచ్/ఓ, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616, నం 2) శ్రీమతి తోట రమాదేవి, భర్త తోట రమేష్ బాబు, డి.నం.2-81, 10వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట హెచ్/ఓ, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616, నం 3) శ్రీ తోట వెంకట వృష్ణి, తండ్రి తోట రమేష్ బాబు, డి.నం.2-81, 10వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట హెచ్/ఓ, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616ల నుండి 06-10-2023 నుండి చార్జి వేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బ్యాంకుకు రావలసిన ఏవేని ఇతర బకాయితో కలిపి 05-10-2023 నాటికి రూ. 1,23,41,078/- (రూపాయలు ఒక కోటి ఇరవై మూడు లక్షల నలభై ఒక్క వేల డెబ్బై ఎనిమిది మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి
(శ్రీమతి తోట రమాదేవి, భర్త తోట రమేష్ బాబుకు చెందిన ఆస్తి)

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీలో గల బ్లాక్ నం.2 (డోర్ నం.2-81 దగ్గర) రీ-సర్వే డి.నం.162/2 పై పురుషోత్తపట్నం గ్రామ డి.నం.162లో స్థలం 527.97 చ.గ.ల విస్తీర్ణంలో భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: పొపులూరి రాధాకృష్ణ మూర్తి, స్థలం-41 1/2 అడుగులు. దక్షిణం: తోట రవిబాబు స్థలం-110 అడుగులు. పశ్చిమం: నడవ స్థలం- 41 1/2 అడుగులు. ఉత్తరం: తోట రాజశేఖర్ స్థలం-119 అడుగులు.

**రిజర్వు ధర: రూ 1,30,00,000/-**
(రూపాయలు ఒక కోటి ముప్పై లక్షలు మాత్రమే)

**రీ-వేలం వివరాలు**

| రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది : | ప్రదేశం |
|---|---|
| 08-02-2024 | సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, చిలకలూరిపేట శాఖ, 7-376/1, గాంధీపేట,ఎన్‌ఆర్‌టి సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522 616. టెలిఫోన్ నం. 08647-257444, సెల్ నం. 9398314148. |

**రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :**
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, చిలకలూరిపేట శాఖ,7-376/1, గాంధీపేట,ఎన్‌ఆర్‌టి సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522616. వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08647-257444, సెల్ నం. 9398314148 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 08.01.2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN-L65110TN1904PLC001287.
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

# పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11225 99854 01330 99854 01690 99854 77867



జానపాడులో గ్యారంటీ కార్డుల గురించి వివరిస్తున్న టీడీపీ నాయకులు

## చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారంటీ

పిడుగురాళ్ల, జనవరి 9 : టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రజాప్రభుత్వం అధికారంలోకి వస్తేనే దళితులతో పాటు అన్నివర్గాలకు మేలు జరుగుతుందని టీడీపీ నాయకులు చింతలపూడి రామ్మూర్తి తెలిపారు. జానపాడు గ్రామంలో మూడు రోజులుగా బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బాబు గ్యారంటీ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ముప్పాళ్ల సాంబయ్య, వున్నం సురేష్, బండ్ల వెంకటేష్, ముప్పాళ్ల రమేష్, పసుపులేటి నరసింహారావు, రత్నం, గురజాల మౌలాలి, కాశిం, ముజావర్ సైదా, ముసలయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల, జనవరి 9 : టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాకే మహిళలకు భరోసా కలుగుతుందని తెలుగు మహిళ పట్టణ అధ్యక్షురాలు చల్లగుండ్ల సీత తెలిపారు. సంజీవరెడ్డినగర్, సంద్రపాలెం ప్రాంతాలలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ గురించి వివరిస్తూ టీడీపీ అధికారంతోనే అన్ని సామాజికవర్గాలకు కలిగే ప్రయోజనాలను మంగళవారం సీత వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● నకరికల్లు, జనవరి 9 : రాష్ట్రం అభివృద్ధి చెందటానికి టీడీపీని గెలిపించాలని జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీ బాషా అన్నారు. మంగళవారం రాత్రి నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామంలో బాబు షూరిటీ. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ష్యూరిటీ పత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబును సీఎంగా చేయాలని, సత్తెనపల్లిలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలపాటి మహంకాళిరావు, కిష్టంశెట్టి చిన్న, జానపాటి కోటేశ్వరరావు, రాము నాయక్, శ్రీను నాయక్, కస్యా నాయక్, అరుణా బాయి, దేవి బాయి, తాడాయి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

పిడుగురాళ్ల, జనవరి 9 : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 15 రోజులుగా పిడుగురాళ్లలో నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుల నిరసన మంగళవారం కూడా కొనసాగింది. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందే తప్ప తమ డిమాండ్‌ల పరిష్కార సాధనకు పని చేయకపోవడం దుర్మార్గమని సీఐటీయూ నాయకులు తెలగపల్లి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామయ్య, కొండలు, అభిలాష్, రామయ్య, శివ, గురవయ్య, కంపా సాగర్‌బాబు, కుంభా వెంకటేశ్వర్లు, దేవరకొండ లక్ష్మి, చల్లా పద్మ, అనంతలక్ష్మి, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి, జనవరి 9 : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సత్తెనపల్లి శాఖ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న కార్మికుల సమ్మె మంగళవారానికి 15వ రోజుకు చేరుకుంది. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, యూనియన్ నాయకులు తెలిపారు. సమ్మెలో యూనియన్ నాయకులు వంగిపురపు చంద్రకళ, వెంకయ్య, మేడి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్, జనవరి 9 : పట్టణంలో మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు మంగళవారం బీఎస్పీ నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ నేత గుండాల సైదులు యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమ్మెలో గురవమ్మ, లక్ష్మమ్మ, కుమారి, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

దాచేపల్లి, జనవరి 9 : సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ గుంటూరు డివిజన్ నడికూడి రైల్వేస్టేషన్‌లో అఖిల భారత అసంఘటిత కార్మిక ఉద్యోగులు మంగళవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నడికూడి రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ఉద్యోగులు రిలే నిరాహారదీక్షలో పాల్గొని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. దీక్షా శిబిరంలో పాల్గొన్న ఉద్యోగులకు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలు మద్దతు ఇచ్చారు.

## అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం : కాసు

దాచేపల్లి, జనవరి 9 : అభివృద్ధే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. దాచేపల్లి నగర పంచాయతీలో పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఆయన వివరించారు. కార్యక్రమంలో కొప్పుల సాంబయ్య, మునగా నిమ్మయ్య, కోట కృష్ణ, మందపాటి రమేష్‌రెడ్డి, మూలగుండ్ల ప్రకాష్‌రెడ్డి, టమాట సుభాని, ఖాదర్‌భాష, తదితరులున్నారు.

## సీసీ రోడ్ల నాణ్యత పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు



పట్లవీడులో సీసీ రోడ్డు నాణ్యత పనులను పరిశీలిస్తున్న అధికారులు

వెల్దుర్తి, జనవరి 9: మండల పరిధిలోని పట్లవీడు, ఉప్పలపాడు, బోదలవీడులలో జరిగిన సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను మంగళవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. రూ. 1.50 కోట్ల విలువైన అభివృద్ధి పనుల్లో నాణ్యతను తనిఖీ చేశారు. ఈ పరిశీలనలో క్వాలిటీ కంట్రోల్ ఏఈలు సుధాకరరెడ్డి, వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, తాటికొండ పుల్లారెడ్డి, మేకల కోటిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో సమావేశాలు

మాచర్ల, జనవరి 9 : మాచర్ల డివిజన్ పరిధిలోని పలు సబ్‌స్టేషన్ల పరిధిలో బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్లు ఏఈ హరిబాబు తెలిపారు. మాచర్ల పట్టణ, మండల, దుర్గి, వెల్దుర్తి, కారంపూడి, రెంటచింతల మండలాల పరిధిలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో సమావేశాలు జరుగుతాయన్నారు.

● దాచేపల్లి, జనవరి 9: దాచేపల్లి మండలంలోని రైతులు ఇండస్ట్రియల్ కన్స్యూమర్స్‌తో, విద్యుత్ వినియోగదారులతో కలిసి సమావేశం నిర్వహిస్తున్నట్లు దాచేపల్లి విద్యుత్‌శాఖ ఈఈ వీరేశ్వరరావు మంగళవారం తెలిపారు. నడికూడి సబ్ డివిజన్ వద్ద బుధవారం ఈ సమావేశం జరుగుతుందని, ఉదయం 10 గంటలకు పైన తెలిపిన వ్యక్తులు హాజరుకావాల్సిందిగా కోరారు.

● మాచవరం జనవరి 9 : మాచవరంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఏఈ కె.పెదమస్తాన్ మంగళవారం తెలిపారు. రైతులకు, వ్యాపారస్తులకు, ఇతర విద్యుత్ వినియోగదారులకు వారి సమస్యలపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలివ్వాలి : చేర్రెడ్డి

రెంటచింతల, జనవరి 9 : వివిధ గ్రామాల్లో వేలాది ఎకరాల భూములను సాగు చేసుకుంటున్న కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలివ్వాలని టీడీపీ రైతు విభాగం పార్లమెంట్ కార్యదర్శి చేర్రెడ్డి కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు కార్డులిచ్చారని వాటి వలన పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఈ ఏడాది కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. వడ్డీ లేని రుణాలు ఇవ్వడానికి బ్యాంక్‌లు ముందుకు రావాలన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

రాజుపాలెం, జనవరి 9 : ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నెమలిపురి గ్రామ శివారు శ్రీనివాస నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయవాడకు సమీపంలో ఉన్న పెనమలూరు గ్రామానికి చెందిన తిలపురెడ్డి శివరామకృష్ణారెడ్డి(35) ఎక్స్‌కవేటర్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. భార్యను ఉన్నత చదువుల నిమిత్తం హైదరాబాద్‌లో ఉంచి చదివిస్తున్నాడు. పిల్లలను నాయనమ్మ వద్ద ఉంచి వెళ్లాడు. శివరామకృష్ణారెడ్డి పని చేస్తున్న నకరికల్లు మండలం త్రిపురాపురం క్వారీలో మూడు నెలల నుంచి పని లేకపోవటంతో నగదు విషయంలో ఇబ్బందితో ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంతకాల సేకరణ ప్రారంభం

మాచర్ల, జనవరి 9: విజయవాడలో ఈనెల 19వ తేదీన జరగనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక మహాశిల్పం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాసరావు ఎంపీడీవో సరోజినిదేవి పాల్గొన్నారు.

## క్రీడలను విస్మరించిన ప్రభుత్వం

● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



బాలికలకు ప్రథమ బహుమతి అందిస్తున్న వర్ల రామయ్య, కన్నా లక్ష్మీనారాయణ తదితరులు

సత్తెనపల్లి, జనవరి 9 : రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో పోటీలు నిర్వహించిన క్రీడాకారులు కరువయ్యారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. పట్టణంలోని విద్యా కేంద్రం కళాశాల ఆవరణలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు, మహిళా ఇన్విటేషన్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ సభ మంగళవారం రాత్రి జరిగింది. సభకు రిటైర్డు పీఈటీ దాసరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, దివంగత మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ల రామయ్య మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. జగన్ మాటలను నమ్మి అత్యుత్సాహంతో ఓట్లు వేసిన దళితులను జగన్ అడుగడుగునా అవమానించారన్నారు. ప్రభుత్వ అధికారులను బదిలీ చేసినట్టు ఎమ్మెల్యేలను జగన్ బదిలీ చేస్తున్నారని, అయినా ప్రభుత్వం అధికారంలోకి రావటం కల అన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైందన్నారు. ఆడుదాం ఆంధ్రాకు స్పందన లేదన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్రీడాకారులను ఎప్పుడూ ప్రోత్సహిస్తూ ఉంటామన్నారు. పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను, ప్రోత్సాహక నగదును అందించారు. అతిథులను కన్నా లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. జాతీయ క్రీడాకారుడు మల్లాది అర్జున, రిటైర్డు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ చింతల వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. వారితో పాటు పోటీల నిర్వాహకులు దరువూరి నాగేశ్వరరావు, పీఈటీ దాసరి కోటేశ్వరరావులను కూడా కన్నా సన్మానించారు. కబడ్డీ పోటీల్లో మహిళల విభాగంగా కృష్ణా యూనివర్శిటీ జట్టు ప్రథమ బహుమతి పొందింది. వారికి రూ 40వేలు నగదు, షీల్డ్, ద్వితీయ బహుమతిని సత్తెనపల్లి ఏ టీమ్ జట్టు పొందింది. వారికి రూ 30వేలు నగదు, షీల్డ్‌ను, తృతీయ బహుమతి సత్తెనపల్లి బీ టీమ్ పొందింది. వారికి రూ 25వేలు నగదును, షీల్డ్‌ను, నాల్గవ బహుమతి ఉయ్యూరు జట్టు పొందింది. వారికి రూ 15వేలు నగదును, షీల్డ్‌ను వర్ల రామయ్య, జీవీ ఆంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ అందించారు. పురుషుల విభాగంలో ప్రథమ బహుమతి నకరికల్లు 7 స్టార్ జట్టు పొందింది. వారికి రూ.40వేలు నగదు, షీల్డ్‌ను, ద్వితీయ బహుమతిని దేచవరం మోడల్ స్కూల్ జట్టు పొందింది. వారికి రూ.30 వేల నగదును, షీల్డ్‌ను, తృతీయ బహుమతిని దమ్మాలపాడు చేగువీర జట్టు పొందింది. వారికి రూ.20 వేల నగదు, షీల్డ్‌ను, నాల్గవ బహుమతి సత్తెనపల్లి ప్రకాష్ యూత్ జట్టు పొందింది. వారికి రూ 10వేలు నగదును, షీల్డ్‌ను అతిథులు అందించారు. కార్యక్రమంలో నేతలు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, నాగోతు శౌరయ్య, భీమినేని వందనాదేవి, అంకాళ్ళ ప్రభుదాసు, బత్తుల నాగేశ్వరరావు, కన్నా నాగరాజు, మాగులూరి భాను, బత్తుల వెంకట స్వామి, ఆళ్ళ సాంబయ్య, దరువూరి నాగేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, కటకం రామకృష్ణ, బొక్కా సంగీతరావు, శివ ప్రసాదు, నియోజక వర్గానికి చెందిన పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



పిడుగురాళ్ల ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలు

● పిడుగురాళ్ల, జనవరి 9 : ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగంతో ఎంత భయపెట్టినా భయపడేది లేదంటూ పిడుగురాళ్ల సెక్టార్ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు హజ్రా, శాంతమణి తెలిపారు. పిడుగురాళ్ల ఆర్‌అండ్‌బి బంగ్లా వద్ద మాచవరం, పిడుగురాళ్ల మండలాల అంగన్‌వాడీలు మంగళవారం ధర్నా నిర్వహించారు. డిమాండ్‌లను నెరవేర్చేదాకా సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వం సమస్యలను పరి ష్కరించాలన్నారు.

సత్తెనపల్లి, జనవరి 9 : సమస్యల పరిష్కారం కోరుతూ తాలూకా సెంటర్‌లో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సత్తెనపల్లి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె మంగళవారానికి 29వ రోజుకు చేరు కుంది. సమ్మెలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరితే ఎస్మా చట్టాన్ని ప్రయోగించటం దుర్మార్గం అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుజాత, అహల్య, చాముండేశ్వరి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

● అమరావతి, జనవరి 9 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్ష 29వ రోజుకు చేరింది. రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు చేస్తుంటే పట్టించుకోకుండా రానున్న ఎన్నికలకు సంబంధించి సిట్టింగ్‌లను మార్చే పనిలో జగన్మోహనరెడ్డి నిమగ్నమై ఉన్నారని తెలుగు రైతు జిల్లా నాయకుడు కె.వసంతరావు అన్నారు. అంగన్‌వాడీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

● గురజాలటౌన్, జనవరి 9: తమ డిమాండ్ల సాధనకై అంగన్‌వాడీలు పట్టణంలో నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం 29వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ, జనవరి 9 : మండలంలో ముప్పాళ్ళ, ఇరుకుపాలెం సెక్టార్ల పరిధిలో 43 సెంటర్లలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినా తమసమస్యలు పరిష్కారం అయ్యేవరకూ సమ్మె విరమించే ప్రసక్తే లేదని చెబుతున్నారు. మండలంలో ఒక్కరు కూడా విధులకు హాజరు కాలేదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేయనున్నట్లు సూపర్‌వైజర్ తెలిపారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రెంటచింతల, జనవరి 9 : మండల పరిషత్ సర్వసభ్యసమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు డీడీవో, మండల స్పెషలాఫీసర్ వై.మహాలక్ష్మి చెప్పారు. ఎంపీపీ దాసరి చౌడేశ్వరీ అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, జడ్పీటీసీ, కోఆప్షన్ మెంబర్, గ్రామాల సర్పంచ్‌లు,వివిధ శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

మాచర్ల రూరల్, జనవరి 9 : పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎం రెంటాల పిచ్చయ్య తెలిపారు. డిపో పరిధిలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల, గురజాల మండల ప్రజలు ఉదయం 11 నుంచి 12 గంటల మధ్యలో సలహాలు, సూచనలు అందించవచ్చన్నారు. వివరాలకు సెల్: 9959225432ను సంప్రదించాలన్నారు.

● పిడుగురాళ్ల, జనవరి 9 : పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో పరిధిలో ఫిర్యాదులు, సూచనలకు బుధవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డిపో కార్యక్రమం వుందని మేనేజర్ ఎన్ ముక్తేశ్వరరావు తెలిపారు. 9959225430 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలియజేశారు.

## పింఛన్ పెంపు పేదలకు వరం : ఎమ్మెల్యే పీఆర్కే

కారంపూడి, జనవరి 9 : పింఛన్ పెంపు పేదలకు వరమని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కారంపూడిలో మంగళవారం నిర్వహించిన వైఎస్ఆర్ పింఛన్ కానుక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇకపై ప్రతినెలా రూ.3 వేల పింఛన్ అందుతుందన్నారు. అనంతరం మండలంలోని చింతపల్లి, ఒప్పిచర్ల గ్రామాల్లో పింఛన్‌ను పంపిణీ చేశారు. ఆయా చోట్ల నూతనంగా నిర్మించిన విలేజ్ క్లినిక్‌లను ప్రారంభించారు. అలాగే చింతపల్లిలో వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రంతోపాటు కల్యాణ మండపంలో రూ.6 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఫోర్ టైల్స్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, వైసీపీ పట్టణ కన్వీనర్ బొమ్మిన అల్లయ్య, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ షేక్ అక్బర్, సర్పంచ్ ప్రమీలా తేజానాయక్, ఉప సర్పంచ్ నూరె అంకారావు, పాతూరి రామిరెడ్డి, మండల యూత్ కన్వీనర్ చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.



పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే

## పారదర్శకంగా పింఛన్‌ల పంపిణీ

సత్తెనపల్లి రూరల్, జనవరి 9 : పారదర్శకంగా పింఛన్‌లను ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తూ పేద వర్గాలకు జీవన భరోసా కల్పిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని పెంచిన పింఛన్‌తో సహా రూ.3 వేలను పింఛన్ దారులకు పంపిణీ చేశారు. ఎంపీపీ జై భూన్‌బీ, ఎంపీడీవో సత్యనారాయణ, కార్యాలయ అధికారులు, సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అణచివేత ధోరణి సరికాదు : రవి

రెంటచింతల, జనవరి 9 : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హామీలను అమ లు చేయమని అంగన్‌వాడీ సిబ్బంది కోరితే ప్రభుత్వం అణచివేత ధోరణితో వ్యవహరిస్తుండడం దారుణమని టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఎస్మాకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 2ను తక్షణమే విరమించుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జ్ఞానయ్య, థామస్, బాల ఏసు తదితరులున్నారు.



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న డ్వామా పీడీ జోసెఫ్ కుమార్

## ఫీల్డ్ అసిస్టెంట్లు పని తీరు మెరుగుపరుచుకోవాలి

● డ్వామా పీడీ గంగవరపు జోసెఫ్ కుమార్

అచ్చంపేట, జనవరి 9 : ఫీల్డ్ అసిస్టెంట్‌లు పని తీరు మెరుగుపరుచుకోవాలని డ్వామా పీడీ గంగవరపు జోసెఫ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎన్ఆర్ఈజీఎస్‌పై సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గంగసాని నరసింహారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. డిసెంబరు 26, 2023 నుంచి జనవరి 8, 2024 వరకు జరిగిన 1271 పనులకు రూ.5,39,51,375పై ఈ సోషల్ ఆడిట్ జరిగింది. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో ఈజీఎస్ పనులు 1255, పీఆర్ పనులు 15, ఎస్ఎస్ఏ పనులు 1, మొత్తం 1271 పనులు జరిగాయి. పీడీ జోసెఫ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎస్సీ, ఎస్టీలకు పనులు సరిగా కల్పించలేదని, కాలనీల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం 50 శాతం అయినా ఎస్సీ, ఎస్టీలను కవర్ చేయాలని, రైతులను తోటల వైపు మళ్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి టీవీ విజయలక్ష్మి, ఎస్ఆర్‌పీ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ తుమ్మా విజయ ప్రతాప్‌రెడ్డి, నెల్లూరి చంద్రబాబు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

బెల్లంకొండ, జనవరి 9 : ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బెల్లంకొండ ఏవో ఓ.కృష్ణయ్య అన్నారు. బెల్లంకొండలోని పురుగు మందులు, ఎరువుల దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని మందులను విక్రయించరాదని హెచ్చరించారు. అనంతరం పురుగు మందులు, ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్రోసూరు, జనవరి 9 : ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్రోసూరు యూనిట్ క్యాలెండర్‌ను మంగళవారం క్రోసూరు ప్రాథమిక కేంద్రం ఆవరణలో ఆవిష్కరించారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ బాల అంకమబాయి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించగా క్రోసూరు తాలూకా యూనిట్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శిఖా శ్యామ్‌సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగులు మహమ్మద్ షాజ్, సిరి చందన, రత్తయ్య, సాంబశివరావు, అమర జ్యోతి, ప్రభావతి, ప్రభాకరరావు, ప్రేమరాజు పాల్గొన్నారు.

## బెల్లంకొండలో అయోధ్య అక్షింతలు పంపిణీ

బెల్లంకొండ, జనవరి 9 : బెల్లంకొండలో మంగళవారం సాయంత్రం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను మేళ తాళాలతో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పులుపుల వెంకట ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో పంపిణీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన అయోధ్యలో రామచంద్రుని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బెల్లంకొండ బొడ్డు రాయి సెంటర్ వద్ద ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి బాబు, పాపయ్య, గురవయ్య, దర్శి శ్రీను, పిన్నెబోయిన శ్రీనివాసరావు, పుల్లలచెరువు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● దాచేపల్లి, జనవరి 9 : అయోధ్య రామమందిరం శ్రీరాముని పూజిత పవిత్ర అక్షింతలు పెదగార్లపాడు గ్రామంలో మంగళవారం గడప గడపకు పంపిణీ చేశారు. ఆర్ఎస్ఎస్ నాయకులు మల్లెమారపు నాగేశ్వరరావు, పులిబండ్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలో శ్రీరామ నామస్మరణతో శోభాయాత్రగా గడప గడపకు వెళ్లి శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్య లో శ్రీరామ విగ్రహాల ప్రతిష్ఠ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కన్నా లక్ష్మీనారాయణ

## ఉత్సాహంగా కొనసాగిన కబడ్డీ పోటీలు

సత్తెనపల్లి, జనవరి 9 : పట్టణంలోని విద్యా కేంద్రం జూనియర్ కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పురుషుల నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు, మహిళల ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు రెండో రోజు మంగళవారం కొనసాగాయి. క్రీడాకారులను కన్నా లక్ష్మీనారాయణకు పీఈటీ దాసరి కోటేశ్వరరావు పరిచయం చేశారు. క్రీడాకారులు భవిష్యత్‌లో అగ్రస్థానంలో రాణించాలనే ఉద్దేశంతో యువతీ, యువకులను పోత్సహిస్తూ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొన్న పురుషులు, మహిళా క్రీడాకారులను కన్నా అభినందించారు. పురుషులు, మహిళల కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. పోటీలను కన్నా, టీడీపీ నాయకులు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, బొక్కా సంగీతరావు, ఎర్రా బాబూరావు, కోమటినేని శ్రీనివాసరావు, ఎలినేడి లక్ష్మీతులసీ, ఎలినేడి శ్రీనివాస్, నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ నేతలు దగ్గరుండి తిలకించారు. పట్టణానికి చెందిన పలువురు యువత పోటీల వద్దకు తరలివచ్చి పోటీలను తిలకించారు. నిర్వాహకులు దరువూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో క్రీడాకారులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## అంబటి అబద్ధాల పుట్ట : టీడీపీ లీగల్ సెల్

సత్తెనపల్లి, జనవరి 9 : మంత్రి అంబటి రాంబాబు అబద్ధాల పుట్ట అని టీడీపీ లీగల్ సెల్ నేతలు అన్నారు. పట్టణంలోని కన్నా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విఫల మైందన్నారు. మద్యపాన నిషేధం అమలు చేయలేదని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, సీపీఎస్ రద్దు చేయలేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో అనుమోలు జయరాం, బొక్కా సంగీతరావు, డి.శ్రీనివాసరావు, జానీఖాజావలి ఉన్నారు.

## రామస్వామికి పలువురు అభినందనలు



ఎలినేడి రామస్వామిని అభినందిస్తున్న నాగోతు శౌరయ్య తదితరులు

సత్తెనపల్లి, జనవరి 9 : టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన మునిసిపల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామిని మంగళవారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య, టీడీపీ నియోజకవర్గ పరిశీల కులు తాతా జయప్రకాష్ నారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటకం రామకృష్ణ, టీడీపీ నేతలు పోతుగంటి రామకోటేశ్వరరావు, అడపా నాగేంద్ర, సుధాకర్ తదితరులు అభినందించారు. టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ నాయకత్వంలో రామస్వామి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

## కన్నా హయాంలోనే పట్టాల పంపిణీ

రాజుపాలెం, జనవరి 9 : 2011లో పులిచింతల పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి ఆనాటి మంత్రి, సత్తెనపల్లి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ హయాంలోనే ఇంటి పట్టాల పంపిణీ జరిగిందని టీడీపీ నాయకులు తోట శ్రీనివాసరావు అన్నారు. ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసేందుకు కొత్తగా జీవోలు తీసుకొచ్చి మీకు అందజేస్తున్నామని మాయమాటలు చెప్పే మంత్రి అంబటి రాంబాబు మాటలను నిర్వాసితులు ఎవరూ నమ్మవద్దని ఆయన తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఎప్పుడూ పేద ప్రజలకు అండగా నిలబడతారని, రానున్న ఎన్నికలలో పులిచింతల నిర్వాసితులంతా టీడీపీ వెంట నడవాలని సూచించారు.

## ఈవీఎంలపై అవగాహన

సత్తెనపల్లి రూరల్, జనవరి 9 : మండలంలోని కట్టావారిపాలెం, కంటెపూడి, కొమెరపూడి, నందిగామ, గుడిపూడి, లక్ష్మీపురం గ్రామాల్లో మంగళవారం ఈవీఎంల పని తీరుపై ఓటర్లకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామల ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, పంచాయతీ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు పల్గొన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ

సత్తెనపల్లి రూరల్, జనవరి 9 : మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మాగులూరి భాను ప్రకాష్ (యూఎస్ఏ) ఆర్థిక సహకారంతో మండలంలోని ఫణిదంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణులకు మంగళవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రతినిధి కె.కిరణ్, వైద్యశాల, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పెదకూరపాడు, జనవరి 9 : పౌష్టికాహారం ద్వారా గర్భిణులు ఆరోగ్యవంతంగా ఉండాలని ఎన్ఆర్ఐ మాగులూరి భాను ప్రకాష్ అన్నారు. పెదకూరపాడులోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం గర్భిణులకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటును నిజాయితీగా వేయాలి

రెంటచింతల, జనవరి 9 : ఓటును పవిత్రంగా నీతి, నిజాయితీగా వేయాలని, ఓటును వేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి సమర్థవంతమైన నాయకత్వానికి ఓటు వేయాలని సాగరమాత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎలీషారాజ్ మంగళవారం కోరారు. కళాశాలలో విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. పలువురు లెక్చరర్లు పాల్గొన్నారు.



## ప్రకటన

నా క్లయింటు విశాఖపట్నం, ఎం.వి.పి కాలనీ, సోషల్‌వెల్ఫేర్ ఆఫీసు దగ్గర సెక్టార్ -6, ఎం.ఐ.జి-1బి-103 నివాసి దాసరి లక్ష్మీదీపక్ గారి భార్య దాసరి స్వప్న ఇచ్చిన సమాచారం అనుసరించి యావన్మందికి తెలియజేయునది.

షెడ్యూలు దాఖలా ఆస్తులు నా క్లయింటు తండ్రి అయిన జంగం పెద వెంకటేశ్వర్లు గారి కుమారుడు జంగం పుల్లయ్య గారి ఆస్తులు అయివున్నవి. సదరు జంగం పుల్లయ్య గారు షెడ్యూలు దాఖలా ఆస్తులను సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవిస్తూ.. ఎటువంటి మరణ శాసనము వ్రాయకుండా చనిపోయినారు. పుల్లయ్యగారి మరణానంతరం వారి సంతతి మరియు వారసులైన నా క్లయింటు 1.దాసరి లక్ష్మీదీపక్ గారి భార్య దాసరి స్వప్న, 2.ఎకుల ప్రదీప్ రాజేష్ గారి భార్య విజయ, 3.జంగం వెంకటేష్, 4. జంగం కోటేశ్వరరావులు ఉమ్మడి స్వాధీనానుభవంలో ఉండి షెడ్యూలు దాఖలా ఆస్తులను అనుభవించుచున్నారు. కానీ, షెడ్యూలు దాఖలాస్తులలో నా క్లయింటుకు గల హక్కులను భంగపరచవలననే ఉద్దేశ్యముతో పై వారలు అబద్ధపు విషయములతో కొన్ని దస్తావేజులు, క్రయ విక్రయములు సృష్టించబోతున్నారని తెలిసి, నా క్లయింటు పై వారలను సదరు ఆస్తులను భాగపంపిణీలు చేసుకుందామని కోరగా అందులకు వారు సరియైన సమాధానములు ఇవ్వనందున నా క్లయింటు చట్టపరంగా తన భాగపు ఆస్తులను పొందుటకు తన లాయరుగారి ద్వారా నోటీసులు పంపియున్నది. అంతియేగాక ఎవరైనా ఏ విధముగానైనా షెడ్యూలు దాఖలా ఆస్తుల విషయంలో, నా క్లయింటు పరోక్షములో నా క్లయింటుకు గల భాగ హక్కును భంగపరిచే విధంగా పై వారలతో లావాదేవీలు జరిపిన యెడల అవి నా క్లయింటు భాగ హక్కును ఏ విధంగాను బద్ధుని చేయజాలవు. అంతియేగాక వారలు నా క్లయింటు తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

### షెడ్యూలు

పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని ఆస్తుల వివరములు.

1వ ఐటం - సర్వే నెం.855-39, టీ.యస్ నెం. 127-21లో య.2.49 సెంట్ల భూమికి హద్దులు. తూర్పు - రేపాల శ్రీనివాసరావు, దక్షిణం - రోడ్డు, పడమర - పణితి ఇన్నయ్య, ఉత్తరం - కుంచం అచ్చమ్మ

2వ ఐటం - సర్వే నెం.122/1బి, 123 లోని య. 1.09 సెంట్లు భూమికి హద్దులు. తూర్పు - యరగాని పున్నారావు, దక్షిణం - మట్టి వెంకటేశ్వర్లు వగైరా, పడమర - బుర్రి శేషమ్మ, ఉత్తరం - నూకల సుబ్బారావు.

3వ ఐటం - సర్వే నెం.205-సి లోని మూడు సెంట్లలోని ఇంటికి హద్దులు. తూర్పు - ఏలూరి రామస్వామి, దక్షిణం - రోడ్డు, పడమర - కడవెండి కృష్ణాచారి, ఉత్తరం - గవర్నమెంటు ఆస్తి

4వ ఐటం - ఇంటి నెం.10-75, సర్వే నెం.192 లోని య.0.03 సెంట్ల స్థలంలోని ఇంటికి హద్దులు. తూర్పు - మున్సిపల్ రోడ్డు, దక్షిణం - ఉడతా లక్ష్మి, పడమర - మన్నిక పిచ్చమ్మ, ఉత్తరం - జంగం కోటేశ్వరరావు.

5వ ఐటం - ఇం.నెం.9-133, సర్వే నెం.194లో యం.0.01సెంటు స్థలంలోని పెంకుటిల్లుకు హద్దులు. తూర్పు - మున్సిపల్ రోడ్డు, దక్షిణం - జొన్నలగడ్డ మేరి, పడమర - పణితి దాసు, ఉత్తరం - బజారు.

6వ ఐటం - సర్వే నెం.192లోని య.0.03 సెంట్లు భూమికి హద్దులు. తూర్పు - మున్సిపల్‌రోడ్డు, దక్షిణం జంగం వెంకటేష్, పడమర - మన్నిక పిచ్చమ్మ, ఉత్తరం - గల్లీబజారు.


7వ ఐటం - సర్వే నెం.192/3 లోని య.0.03 సెంట్లలోని రేకులషెడ్డుకు హద్దులు. తూర్పు - మున్సిపల్‌రోడ్డు, దక్షిణం - పణితి ప్రసాదు, పడమర - షేక్ సైదా, ఉత్తరం - ఎలుగూరి సీతారామయ్య

8వ ఐటం- పిడుగురాళ్ళ మండలం, తుమ్మలచెరువు గ్రామ పంచాయితీ పరిధిలోని ఆస్తి ఇ.నెం.7-90, సర్వే నెం. 272/1లోని య.0.15సెంట్లు భూమిలోని ఇంటికి హద్దులు. తూర్పు - గల్లీబజారు, దక్షిణం - ఆలమూరి రోశాజ, పడమర - పెన్నెల్లిరోడ్, ఉత్తరం - షేక్ మాబు

ఇట్లు
శ్రీ గిరిరాజు నాగేశ్వరరావు
న్యాయవాది, ప్రకాష్‌నగర్, నరసరావుపేట.
సెల్ - 9441081262

# దిక్సూచి DIKSUCHI

## యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో డిస్టెన్స్ డిప్లొమాలు



యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(యూఓహెచ్) ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ వర్చువల్ లెర్నింగ్(సీడీవీఎల్) - డిప్లొమా, అప్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. వీటిని డిస్టెన్స్, ఆన్‌లైన్ మోడ్‌లలో నిర్వహిస్తారు. ఒక్కో ప్రోగ్రామ్‌లో కనిష్ఠంగా 50 సీట్లు ఉంటాయి. అకడమిక్ ప్రతిభ, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

### డిప్లొమా ప్రోగ్రామ్‌లు

- డిప్లొమా ఇన్ లైబ్రరీ ఆటోమేషన్ అండ్ నెట్‌వర్కింగ్
- డిప్లొమా ఇన్ సైబర్ లాస్ అండ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్
- డిప్లొమా ఇన్ కమ్యూనికేటివ్ ఇంగ్లీష్
- డిప్లొమా ఇన్ క్రిమినల్ జస్టిస్ అండ్ ఫోరెన్సిక్ సైన్స్
- డిప్లొమా ఇన్ బిజినెస్ మేనేజ్‌మెంట్
- డిప్లొమా ఇన్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్
- డిప్లొమా ఇన్ పంచాయతీ రాజ్ గవర్నెన్స్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్
- డిప్లొమా ఇన్ ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్
- డిప్లొమా ఇన్ కమ్యూనిటీ ఐ హెల్త్
- డిప్లొమా ఇన్ టెలీకాం టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్

### అప్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లు

- డిప్లొమా ఇన్ గవర్నెన్స్
- డిప్లొమా ఇన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్
- డిప్లొమా ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్
- సర్టిఫికెట్ కోర్స్ ఇన్ బర్త్ కేర్ ప్రాక్టీషనర్

**ప్రోగ్రామ్‌ల వివరాలు:** ఒక్కో డిప్లొమా ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. గరిష్ఠంగా మూడేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. ఒక్కో ప్రోగ్రామ్‌లో రెండు టర్మ్‌లు ఉంటాయి. ప్రతి టర్మ్‌లో అయిదు నుంచి పది రోజులపాటు కాంటాక్ట్ క్లాసెస్ నిర్వహిస్తారు. వీటికోసం అభ్యర్థులు యూనివర్సిటీ క్యాంపస్‌లకు హాజరు కావచ్చు. లేదంటే ఆన్‌లైన్ ద్వారా వినవచ్చు. ప్రాక్టికల్ సెషన్స్ కూడా ఉంటాయి. కనీసం 75 శాతం అటెండెన్స్ తప్పనిసరి. ప్రతి ప్రోగ్రామ్‌లో స్టడీ సెమినార్‌లు, కౌన్సెలింగ్ సెషన్స్, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌లు, అసైన్‌మెంట్‌లు, ప్రాజెక్ట్ వర్క్‌లు, టర్మ్ ఎండ్ ఎగ్జామినేషన్‌లు ఉంటాయి.

- సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ బర్త్ కేర్ ప్రాక్టీషనర్ వ్యవధి ఆర్నెల్లు.
- **దరఖాస్తు ఫీజు:** రూ.300
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఫిబ్రవరి 29
- **వెబ్‌సైట్:** cdvl.uohyd.ac.in

## పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలిటిక్స్

ఖరగ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ కేజీపీ), కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంసీ), ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్ఐ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలిటిక్స్(పీజీడీబీఏ)' ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ వెలువడింది. ఇది రెండేళ్ల ఫుల్ టైం రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. ముందుగా కోల్‌కతా ఐఐఎంలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్, ప్రీ సెమిస్టర్ మాడ్యూల్ నిర్వహిస్తారు. ఐఎస్ఐలో మొదటి సెమిస్టర్, ఐఐటీ కేజీపీలో రెండో సెమిస్టర్, ఐఐఎం కోల్‌కతాలో మూడో సెమిస్టర్ చదవాల్సి ఉంటుంది. నాలుగో సెమిస్టర్‌లో ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఈ ప్రోగ్రామ్‌లో మొత్తం 65 సీట్లు ఉన్నాయి. అడ్మిషన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్‌లను అనుమతిస్తారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్ సౌకర్యం ఉంది.

**అర్హత వివరాలు:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బీఈ/బీటెక్/ఎమ్మెస్సీ/ఎంకాం ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంజనీరింగ్ డిప్లొమా తరవాత లేటరల్ ఎంట్రీ ద్వారా మూడేళ్ల ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసినవారు; నాలుగేళ్ల బీఎస్సీ ఉత్తీర్ణులు; సీఏ/సీఎస్/ఐసీడబ్ల్యూఏఐ పూర్తిచేసినవారు; ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారు అప్లయ్ చేసుకోవచ్చు.

**అడ్మిషన్ టెస్ట్ వివరాలు:** దీనిని సీబీటీ విధానంలో నిర్వహిస్తారు. ఇందులో మొత్తం 50 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. వెర్బల్ ఎబిలిటీ నుంచి 15, లాజికల్ రీజనింగ్ నుంచి 5, డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ డేటా విజువలైజేషన్ నుంచి 5, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 25 ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు నిర్దేశించారు. మొత్తం మార్కులు 150. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం మూడు గంటలు. పరీక్ష సిలబస్ కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

**ఎంపిక:** అడ్మిషన్ టెస్ట్‌లో సాధించిన స్కోర్ ఆధారంగా అభ్యర్థులను ఇంటర్వ్యూకి పిలుస్తారు. అడ్మిషన్ టెస్ట్ స్కోర్‌కు 45 శాతం, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కులకు 40 శాతం, ఇంటర్/డిప్లొమా స్థాయి మార్కులకు 8 శాతం, అనుభవానికి 7 శాతం వెయిటేజీ ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

- **ప్రోగ్రామ్ ఫీజు:** రూ.25 లక్షలు(ట్యూషన్ ఫీజు+క్యాంపస్ లాడ్జింగ్+బుక్స్+స్టడీ మెటీరియల్+ఎగ్జామినేషన్ మెటీరియల్స్+ల్యాబొరేటరీ చార్జీలు)
- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.2500; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1250
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 6
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విశాఖపట్నం
- **కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ తేదీ:** మార్చి 17
- **వెబ్‌సైట్:** isical.ac.in, iitkgp.ac.in, iimcal.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/5ysEkHmలో చదవండి.

## రిమైండర్

ఏపీపీఎస్సీ నోటిఫికేషన్స్

### గ్రూప్-1 సర్వీస్ పోస్టులు

ఖాళీలు 81

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) నోటిఫికేషన్ దరఖాస్తులు స్వీకరిస్తోంది.

**శాఖల వారీ ఖాళీలు**

1. డిప్యూటీ కలెక్టర్(ఏపీ సివిల్ సర్వీస్- ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్): 9 పోస్టులు
2. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్(ఏపీ స్టేట్ ట్యాక్స్ సర్వీస్): 18 పోస్టులు
3. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(సివిల్)(ఏపీ పోలీస్ సర్వీస్) కేటగిరీ-2: 26 పోస్టులు
4. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్(మెన్)(ఏపీ జైల్ సర్వీస్): 1 పోస్టు
5. డివిజనల్/డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్(స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్: 1 పోస్టు
6. రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్(ఏపీ ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్): 6 పోస్టులు
7. డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్(ఏపీ బీసీ వెల్ఫేర్ సర్వీస్): 1 పోస్టు
8. డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్(ఏపీ సోషల్ వెల్ఫేర్ సర్వీస్): 3 పోస్టులు
9. డిప్యూటీ రిజిస్ట్రార్(ఏపీ కో ఆపరేటివ్ సర్వీస్): 5 పోస్టులు
10. మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2(ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్): 1 పోస్టు
11. అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్(ఏపీ ఎక్సైజ్ సర్వీస్): 1 పోస్టు
12. అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్/అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్(ఏపీ ట్రెజరీ అకౌంట్స్ సర్వీస్): 3 పోస్టులు
13. డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్(ఏపీ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సర్వీస్): 4 పోస్టులు
14. అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్(ఏపీ స్టేట్ ఆడిట్ సర్వీస్): 2 పోస్టులు

**అర్హతలు:** పూర్తి సమాచారం నోటిఫికేషన్‌లో చూడొచ్చు
**ఎంపిక:** స్క్రీనింగ్ టెస్ట్, మెయిన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా
**చివరి తేదీ:** జనవరి 21 **స్క్రీనింగ్ టెస్ట్(ప్రిలిమినరీ ఎగ్జామినేషన్):** మార్చి 17
**వెబ్‌సైట్:** psc.ap.gov.in/

### డిగ్రీ లెక్చరర్స్

ఖాళీలు 240

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)...ఏపీ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సర్వీస్‌కు సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**సబ్జెక్టుల వారీగా ఖాళీలు**

1. బోటనీ: 19 2. కెమిస్ట్రీ: 26 3. కామర్స్: 35
4. కంప్యూటర్ అప్లికేషన్స్: 26 5. కంప్యూటర్ సైన్స్: 31
6. ఎకనామిక్స్: 16 7. హిస్టరీ: 19 8. మేథమెటిక్స్: 17
9. ఫిజిక్స్: 11 10. పొలిటికల్ సైన్స్: 21 11. జువాలజీ: 19

**అర్హత:** సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ, నెట్/స్లెట్/సెట్ ఉత్తీర్ణులై ఉండాలి.
**ఎంపిక ప్రక్రియ:** కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ తదితరాల ఆధారంగా
**ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు:** జనవరి 24 నుంచి ఫిబ్రవరి 13 వరకు
**రాత పరీక్ష తేదీ:** 2024 ఏప్రిల్/మే **వెబ్‌సైట్:** https://psc.ap.gov.in/

### డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు

ఖాళీలు 38

ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీస్‌లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఖాళీల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) విడుదల చేసింది.

**అర్హత:** ఏదైనా పీజీతోపాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి
**దరఖాస్తు రుసుము:** జనరల్ అభ్యర్థులకు రూ.370, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.250.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 29
**స్క్రీనింగ్ పరీక్ష తేదీ:** ఏప్రిల్ 13 **వెబ్‌సైట్:** https://psc.ap.gov.in

## SCHOLARSHIP ALERT

### TSDPL Silver Jubilee Scholarship Program

*Description:* Tata Steel Downstream Products Limited (TSDPL) invites applications from students who are domiciles of Jamshedpur, Kalinganagar, Pantnagar, Faridabad, Pune, Chennai, Tada, and Kolkata. The scholarship is meant to support meritorious students from low income families to continue their education.

*Eligibility:* Open for students who are domiciles of locations such as Jamshedpur, Kalinganagar, Pantnagar, Faridabad, Pune, Chennai, Tada, and Kolkata are eligible to apply. Applicants must be pursuing any year of ITI/diploma, graduation or postgraduation in fields such as Nursing, UG medical courses such as MBBS, BDS, PG medical courses (any specialization), paramedical courses, ITI/diploma subjects such as fitter, electrical, welders, safety, etc. from government-recognized institutes. Must have scored at least 60% marks in their Class 10 and 12 examination. Annual family income of the applicants must not be more than INR 5,00,000 from all sources.

*Prizes & Rewards:* INR 1,00,000 for 1 year *Last Date to Apply:* 21-01-2024
*Application mode:* Online only
*Short Url:* www.b4s.in/aj/TSDPL2

### PROMYS India
(Program in Mathematics for Young Scientists)



*Description:* PROMYS India (Program in Mathematics for Young Scientists), India 2024 is an opportunity offered in partnership with the Indian Institute of Science (IISc), Bengaluru, for students in Class 9 to 12. The selected students will be awarded a full scholarship covering all tuition, housing, and meals for the six weeks of the programme.

*Eligibility:* Open for students aged 15 years or older by May 5th, 2024, currently enrolled in Class 9 to 12 (or equivalent) at any recognised secondary or higher secondary school across India. Applicants must have completed (or be in) Class 9 before the program begins.

*Prizes & Rewards:* A full scholarship covering tuition, housing, and meals for the six weeks of the programme
*Last Date to Apply:* 01-02-2024
*Application mode:* Online only
*Short Url:* www.b4s.in/aj/POR1

### Piaggio "Shiksha Se Samriddhi" Program

*Description:* An initiative of Piaggio Vehicles Pvt. Ltd. to support the STEM education of female students from Pune, Satara, Baramati, Nashik, Aurangabad, and Ahmednagar.

*Eligibility:* Open to female students pursuing STEM courses.

- Students from Pune, Satara, Baramati, Nashik, Aurangabad, and Ahmednagar can apply for the scholarship.
- Final-year students enrolled in graduation, post-graduation and diploma will be eligible under this program.
- Students must have scored at least 50% marks in their previous class.
- The annual income of the family should be less than INR 4 lakh.

*Note:* Children of employees of Piaggio and Buddy4Study are not eligible to participate.

*Prizes & Rewards:* INR 15000 - INR 20,000 (based on actuals)
*Last Date to Apply:* 20-01-2024
*Application mode:* Online only
*Short Url:* www.b4s.in/aj/PSD5

buddy4study.com

# నవ్య | చిత్రజ్యోతి



## ఈసారి కూడా బాగా గట్టిగా కొడతాం

**మహేశ్‌బాబు**

"నాకూ, నాన్నగారికీ సంక్రాంతి బాగా కలిసొచ్చిన పండుగ. సంక్రాంతికి విడుదలైన మా సినిమాలు బ్లాక్‌బస్టర్లయ్యాయి. ఈ సారి కూడా బాగా గట్టిగా కొడతాం. కానీ ఈ సారి 'గుంటూరు కారం' చిత్రం రికార్డులు, వసూళ్ల గురించి మాట్లాడడానికి నాన్న మన మధ్య లేరనే వెలితి ఉంది. ఆ లోటును ఇక మీరే (అభిమానులు) తీర్చాలి. ఇకపై నాకు అమ్మా, నాన్నా... అన్నీ మీరే' అని మహేశ్‌బాబు భావోద్వేగంతో స్పందించారు. ఆయన హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన చిత్రమిది. ఈనెల 12న విడుదలవుతోంది. మంగళవారం చిత్రబృందం గుంటూరులో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించింది. ఈ సందర్భంగా మహేశ్‌బాబు మాట్లాడుతూ "త్రివిక్రమ్ అంటే నాకు చాలా ఇష్టం. గత రెండేళ్లు ఆయన నాకు అండగా నిలిచిన తీరు ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన సినిమాల్లో చేసేటప్పుడు నా నటనలో ఏదో మ్యాజిక్ జరుగుతుంది. 'అతడు, ఖలేజా' చిత్రాల తరహాలో ఇప్పుడు 'గుంటూరు కారం'లోనూ అదే మ్యాజిక్ జరిగింది. ఇందులో మీరు కొత్త మహేశ్‌బాబును చూడబోతున్నారు. దానికి కారణం త్రివిక్రమే. మా నిర్మాత చినబాబు ఇష్టపడే హీరోని నేనే. వారితో మరిన్ని గొప్ప సినిమాలు తీయాలని కోరుకుంటున్నాను. చాలా రోజుల తర్వాత మన తెలుగు అమ్మాయి శ్రీలీల పెద్ద హీరోయిన్ కావడం గొప్ప విషయం. ఆ అమ్మాయితో డాన్స్ చేయాలంటే హీరోలందరికీ తాట ఊడిపోద్ది. థమన్ బెస్ట్ సాంగ్స్ ఇచ్చాడు' అని తెలిపారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ 'ఒక సినిమాకు వంద శాతం పనిచేయాలంటే రెండొందల శాతం పనిచేసే హీరో ఎవరైనా ఉన్నారంటే అది మహేశ్‌బాబే. పాతికేళ్లయింది అంటున్నారు కానీ ఆయన్ను చూస్తుంటే నిన్నో, మొన్నో సినిమాల్లోకి వచ్చిన హీరోలానే ఉన్నారు. సూపర్‌స్టార్ కృష్ణగారు గొప్ప నటుడు. ఆయన నటించిన ఒక సినిమాకు సహాయ రచయితగా పనిచేశాను. అంత గొప్ప మనిషికి కొడుకుగా పుట్టిన మహేశ్‌బాబు ఎంత అదృష్టవంతుడో కదా అనిపిస్తుంది. 'అతడు, ఖలేజా' సినిమాలకు పనిచేసినప్పుడు మహేశ్ ఎలా ఉన్నారో ఇప్పుడు కూడా అలానే ఉన్నారు. నటనలోనూ అదే స్పీడ్ చూపిస్తున్నారు. షూటింగ్ తర్వాత బాగా అలసిపోయి కూడా మిమ్మల్ని కలుసుకోవడానికి గుంటూరు వచ్చారు. జనవరి 12న థియేటర్లలో కలుద్దాం. సంక్రాంతిని ఈసారి రమణగాడితో కలసి చేసుకుందాం' అన్నారు. శ్రీలీల మాట్లాడుతూ 'నాకు ఈ సినిమా మళ్లీ రీలాంచ్‌లా అనిపిస్తోంది. మహేశ్‌బాబు బంగారపు విగ్రహానికి ప్రాణం పోసినట్లు ఉంటారు. ఆయన మనసు కూడా అంతే అందమైనది' అని చెప్పారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ 'మేకర్స్‌గా చినబాబు, వంశీ ప్రయాణం అద్భుతంగా ఉంది. త్రివిక్రమ్ ఈ సినిమాతో కలెక్షన్ల తాట తీస్తాడు. మహేశ్‌బాబు మరో బ్లాక్‌బస్టర్ చిత్రం ఇస్తున్నారు' అన్నారు. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ 'త్రివిక్రమ్‌తో పనిచేయాలనే కోరిక ఈ చిత్రంతో తీరింది. ఆయనను అందరూ గురూజీ అని ఎందుకు పిలుస్తున్నారో అర్థమవుతోంది. మహేశ్‌బాబు గారి సినిమాలో చేయాలని అడిగినప్పుడు షాక్ తిన్నాను. ఆయనతో నటించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నాను. ఇది మహేశ్‌గారి మాస్ ఫిల్మ్' అని అన్నారు.

## రేకుల షెడ్డు కూలి అభిమానులకు గాయాలు

గుంటూరు జిల్లాలోని పెదకాకాని సమీపంలో మహేష్ బాబు హీరోగా నటించిన గుంటూరు కారం సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ లో మంగళవారం రాత్రి అపశృతి చోటుచేసుకుంది. అంచనాలకు మించి భారీగా మహేష్ బాబు అభిమానులు రావడంతో, సభ ప్రాంగణం మొత్తం కనుచూపు మేర జనసంద్రంగా మారిపోయింది. దీంతో ప్రాంగణం కుడి వైపున వాచ్‌మెన్ కోసం నిర్మించిన రేకుల షెడ్డుపైకి పెద్ద ఎత్తున అభిమానులు ఎక్కారు. మహేష్ బాబును చూసేందుకు యువత ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో రేకుల షెడ్డు కూలిపోయింది. ఈ ఘటనలో 20 మందికి స్వల్ప గాయాలయ్యాయి. అందులో కొందరిని విజయవాడ, గుంటూరు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు.

\- పెదకాకాని

## వరాలు అందరికీ నచ్చుతుంది..



'ఇందులో నాపేరు వరాలు. స్వతంత్ర భావాలు కలిగిన అమ్మాయిని. పల్లెటూరి అమ్మాయిలంటే సాధారణంగా సున్నితంగా ఉంటారు. కానీ నేను మాత్రం ఇందులో రెబల్. సినిమా చూసినవాళ్లు 'అమ్మాయి అంటే ఇలా ఉండాలి' అనేలా నా పాత్ర ఉంటుంది' అని అషిక రంగనాథ్ అన్నారు. అక్కినేని నాగార్జున కథానాయకుడిగా విజయ్ బిన్నీ దర్శకత్వంలో శ్రీనివాస్ చిట్టూరి నిర్మించిన 'నా సామిరంగ' చిత్రంలో అషిక కథానాయికగా నటించారు. జనవరి 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో ముచ్చటించారు. 'నాలాంటి కొత్తమ్మాయికి నాగార్జునగారి లాంటి టాప్‌స్టార్‌తో నటించే అవకాశం రావడం నిజంగా అదృష్టం. నా కేరక్టర్‌లో రెండు కోణాలుంటాయి. కొంతభాగం యంగ్‌స్టర్‌గా, కొంతభాగం ప్రౌఢగా కనిపిస్తాను. నటనలోనే కాదు, ఆహార్యంలో కూడా తేడా ఉంటుంది. కష్టపడి చేశాను. ఇంత అద్భుతమైన పాత్ర దక్కడం నా అదృష్టం.' అంటూ ఆనందం వెలిబుచ్చారు అషిక.

## మొయినుద్దీన్ రాక అప్పుడే...



క్రీడలకు మత మౌఢ్యాన్ని అద్ది.. లేనిపోని వివాదాలకు తెరలేపుతూ పెడత్రోవ తొక్కుతున్న కొందరు యువకులను సన్మార్గంలో నడిపించి, వారిలో సఖ్యతను కుదిర్చే ఓ వ్యక్తి కథే 'లాల్ సలామ్'. ఇందులో సూపర్‌స్టార్ రజనీకాంత్ మొయినుద్దీన్ అనే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. ముంబై నేపథ్యంలో నడిచే సినిమా ఇది. విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి ఐశ్వర్య రజనీకాంత్ దర్శకురాలు. సుభాస్కరన్ నిర్మాత. ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 9న విడుదల కానున్న ఈ పాన్‌ఇండియా సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని విభిన్న పాత్రను ఇందులో రజనీ చేసున్నారని మేకర్స్ చెబుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాత క్రికెటర్ కపిల్ దేవ్ ఇందులో ప్రత్యేకపాత్ర పోషిస్తుండటం విశేషం. జీవితా రాజశేఖర్, సెంథిల్, తంబి రామయ్య, అనంతిక, వివేక్ ప్రసన్న, తంగదురై తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: విష్ణు రంగస్వామి, సంగీతం: ఏ.ఆర్.రెహమాన్. లోకేశ్ కనకరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ 171వ చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. విశేషమేమిటంటే.. తలైవా 172కు కూడా రంగం సిద్ధమైంది. కర్ణన్, మామన్నన్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న మారి సెల్వరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. లోకేశ్ కనకరాజ్ సినిమా నిర్మాణం పూర్తికాగానే, ఈ సినిమా షూటింగ్ మొదలవుతుంది.

## వెంకటేశ్ నట విశ్వరూపం చూస్తారు



'జయాపజయాల గురించి పట్టించుకోను. ప్రయాణాన్ని మాత్రమే ఆస్వాదిస్తాను. నిజాయితీగా పనిచేస్తే విజయం అదే వస్తుంది' అంటున్నారు దర్శకుడు శైలేష్ కొలను. ఆయన దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'సైంధవ్'. వెంకట్ బోయనపల్లి ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఈ సందర్భంగా శైలేష్ విలేకరులతో మాట్లాడారు.

- 'హిట్2' తర్వాత వెంకటేశ్‌గారిని కలిశాను. బాగా తీశావ్ అని అభినందించారు. మేం సినిమాల కంటే జనరల్ విషయాలే ఎక్కువ మాట్లాడుకునేవాళ్లం. రెండుమూడు మీటింగ్స్‌లో మా ఇద్దరికీ మంచి బాండింగ్ ఏర్పడింది. సినిమా చేయాలనుకున్నాం. 'సైంధవ్' ఐడియా చెప్పాను. ఆయనకి బాగా నచ్చింది. 'నా 75వ సినిమా అంటే ఇలా ఉండాలి' అంటూ సంబరపడిపోయారు. ఆ లైన్ డవలప్‌చేసి పూర్తి స్క్రిప్ట్ వినిపించాను. కథ మొత్తం విని హగ్ చేసుకున్నారు. 'ఇది చేస్తున్నాం' అంటూ భుజం తట్టారు
- ఎలాంటి టెన్షన్ లేకుండా సినిమాను పూర్తి చేశాను. దానికి కారణం వెంకటేశ్‌గారే. అయితే.. ప్రమోషన్స్‌లో వెంకటేశ్‌గారి ఏవీలు చూస్తుంటే.. 'ఇంతటి అద్భుతమైన జర్నీ ఉన్న హీరోతో సినిమా చేశానా!?' అని టెన్షన్ మొదలైంది. నా వరకూ దర్శకుడిగా పూర్తి సంతృప్తితో ఉన్నా. వెంకీ 75 మూవీ ఎలా ఉండాలో అలా చేశాం. ఇందులో వెంకటేశ్ విశ్వరూపం చూస్తారు. వెంకటేశ్‌గారు ఎమోషనల్‌గా చేసిన ప్రతి సినిమా హిట్టే. శత్రువు, ధర్మచక్రం, గణేశ్, తులసి.. ఇలా చెప్పుకుంటూపోతే చాలా ఉన్నాయి. ఈ సినిమా వాటిని మించేలా ఉంటుంది. ఇంత ఎమోషనల్ డెప్త్ ఉన్న కథ చేయడం నాకిదే ప్రథమం. ఇందులో వెంకటేశ్‌గారి పెర్‌ఫార్మెన్స్ ప్రేక్షకులకు గూజ్‌బమ్స్ తెప్పిస్తుంది. హృదయాలను ద్రవింపజేసే భావోద్వేగపూరిత సన్నివేశాలు ఉన్నాయి ఇందులో.
- స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న వారి పోరాటానికి బలమైన గొంతుకలేదు. 17కోట్ల ఇంజక్షన్ కోసం తపన పడే పేరెంట్స్ గురించి, వారి పోరాటం గురించి మనకి పెద్దగా అవగాహనలేదు. సమాజంలో ఈ విషయంపై అవగాహన పెంచాలంటే విస్తృతంగా కమ్యునికేట్‌చేసే నటులు కావాలి. వెంకటేశ్‌గారితోపాటు ఆండ్రియా, రుహానీ శర్మ లాంటి నటులు ఇందులో భాగమవ్వడానికి కారణం అదే. ఒక పవిత్రభావనతో తయారు చేసుకున్న కథ ఇది. అందుకే అందరికీ కనెక్ట్ అవుతుందని నమ్ముతున్నాను.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/zcm5i4p లో చదవండి.

## నిజాలు తెలుసుకొని వార్తలు రాయండి

తెలుగు చలనచిత్ర పరిశ్రమ

ఇక నుంచి మెయిన్‌స్ట్రీమ్ మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలు చిత్ర పరిశ్రమను ఇబ్బందిపెట్టేలా ఇష్టం వచ్చిన రాతలు రాస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి సంయుక్తంగా హెచ్చరించాయి. ఈ మేరకు మంగళవారం ఆ మూడు సంస్థలు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి. నిజాలను నిర్భయంగా ప్రచారంలో పెట్టవచ్చు కానీ అసత్యాలు, ఈర్ష్య ద్వేషాలతో వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడం సరైనది కాదని లేఖలో మీడియా సంస్థలకు హితవు పలికాయి. కొన్ని వెబ్‌సైట్లు, డిజిటల్ మీడియా సంస్థలు సంక్రాంతి టైంలో వాళ్ల రేటింగ్స్ కోసం అదేపనిగా తమకు నచ్చినట్లు వార్తలు రాయడం వల్ల హీరోలు, దర్శకులు వారి అభిమానుల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు, కాబట్టి ఇక నుంచి ఏ మీడియా సంస్థ అయినా వార్తలు ప్రచురించే ముందు మా మూడు సంస్థలను సంప్రదించి నిజాలు తెలుసుకోవాలని కోరాయి. సినీ ప్రముఖులు మాట్లాడేటప్పుడు పూర్తిగా అవగతం చేసుకోకుండా మిడిమిడి జ్ఞానంతో పరిశ్రమ ఇబ్బందిపడేలా వార్తలు రాయడం విచారకరం అని పేర్కొన్నాయి. సంక్రాంతి సినిమాల మధ్య పోటీ ఆహ్లాదకరంగా ఉండాలనీ, తెలుగు సినిమా హీరోలు, దర్శకులు, నిర్మాతలు... ఎవరూ నష్టపోకూడదనీ మా మూడు సంస్థలు కలసి కృషి చేస్తుంటే సహకరించాల్సింది పోయి మీడియా సంస్థలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సూచించాయి. తెలుగు సినీ పరిశ్రమకు పుట్టుక నుంచి మీడియాతో ఉన్న అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకొని ఇబ్బందికర వ్యాఖ్యలు చేసేవారిపైన తగు చర్యలు తీసుకోవాలని సినీ పాత్రికేయ సంఘాలు, మీడియా యాజమాన్యాలను లేఖలో అభ్యర్థించాయి.

# పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

## అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి

● జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్



నరసరావుపేట పట్టణంలో ర్యాలీలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, తదితరులు

నరసరావుపేట రూరల్, జనవరి 9: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. విజయవాడలో ఈ నెల 19వ తేదీన జింకానా గ్రౌండ్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తుగల విగ్రహం ఆవిష్కరించనున్న నేపథ్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా డా బీఆర్ అంబేద్కర్ పేరున వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్దనుంచి గడియారస్తంభం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి విగ్రహానికి నివాళులర్పించారు.

## పైపులైన్ నిర్మాణం పేరుతో రోడ్డు ధ్వంసం



రోడ్డు మధ్యలో గుంతలు తీసి పైపులైన్ నిర్మాణం పనులు చేపడుతున్న గుత్తేదారులు

వినుకొండ టౌన్, జనవరి 9: కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారింది వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో తాగునీటి పైపుల నిర్మాణం. గ్రామస్థులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే... జేజేఎం పథకం కింద గ్రామంలో పైపులైన్ నిర్మాణానికి సుమారు రూ.47లక్షల నిధులు మంజూరు కాగా ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో అధికారులు హడావుడిగా పైపులైన్ నిర్మాణం చేపట్టారు. బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ నుంచి అరుంధతి కాలనీ, రజక కాలనీ వరకు అధికారులు పనులు ప్రారంభించారు. బాగున్న మెటల్ రోడ్డు మధ్య భాగంలో గుంటలు తీసి పైపులైన్ వేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైపులైన్ పనుల అనంతరం రోడ్డు పనులు చేపట్టినట్లు బిల్లులు మార్చుకునేందుకు రోడ్డును అడ్డంగా పగలగొడుతున్నారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లి సచివాలయానికి వెళ్లాలంటే రజకకాలనీ, అరుంధతీ కాలనీవారికి ఇదే ప్రధాన రహదారి. పైపులైన్ వంకతో రోడ్డును పగలగొట్టడంతో ఆ ప్రాంతంలో వెళ్లేపరిస్థితి లేదని, అధికారులు గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కే-రిడ్జి లో స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్



టాలెంట్ టెస్ట్ వివరాలను వెల్లడిస్తున్న చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు

నరసరావుపేట టౌన్, జనవరి 9: స్థానిక కే-రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఏడు సంవత్సరాల స్కాలర్ షిప్ టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నామని చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కే-రిడ్జి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ టెస్ట్‌లో భాగంగా మొదటి టెస్ట్‌ను 11న పల్నాడు, ప్రకాశం ముఖ్య పట్టణాలలో 20కేంద్రాలలో నిర్వహిస్తామన్నారు. మొదటి టెస్టులో ప్రతిభ చూపిన మొదటి, రెండో, మూడవ స్థానాలకు 17న మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతులు మీదగా అవార్డులు అందజేస్తామన్నారు. రెండో తరగతి నుంచి 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు అవకాశం ఉపయోగించుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించి పరీక్ష రాయించాలని కోరారు. సమావేశంలో అకడమిక్ డైరెక్టర్ బర్నబాస్, ప్రిన్సిపాల్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో విజేత వైఎస్ఆర్ కడప

నరసరావుపేట కల్చరల్, జనవరి, 9.పట్టణంలోని డీఎస్ఏ స్టేడియంలో ఈ నెల 6 నుండి 8 వరకు జరిగిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీలలో వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు విజేతగా నిలిచింది. కాగా రెండో స్థానాన్ని విశాఖపట్నం జట్టు, మూడో స్థానాన్ని గుంటూరు జిల్లా జట్టు, నాలుగవ స్థానాన్ని చిత్తూరు జిల్లా జట్టు కైవసం చేసుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

## కొత్తపల్లిలో మండల స్థాయి షటిల్, కబడ్డీ పోటీలు

రొంపిచర్ల, జనవరి 9: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఈ నెల 12, 13 తేదీల్లో షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. షటిల్ పోటీల్లో మొదటి బహుమతి రూ.5,116, ద్వితీయ బహుమతి రూ.3,116లు అని తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.150 అని పేర్కొన్నారు. కబడ్డీ విభాగంలో ఎంట్రీ ఫీజు రూ.250, మొదటి బహుమతి రూ.12,116లు, ద్వితీయ బహుమతి రూ.6,116లు, తృతీయ బహుమతి రూ.5,116లు అని తెలిపారు. షటిల్‌కు ఈ నెల 11న కబడ్డీకి ఈ నెల 12వ తేదీ నమోదుకు ముగింపు తేదీ అన్నారు. వివరాలకు 6302257030ను సంప్రదించాలన్నారు.

## అన్నవరంలో భవిష్యత్‌కు గ్యారెంటీపై ప్రచారం

రొంపిచర్ల, జనవరి 9: మండలంలోని అన్నవరంలో సోమవారం రాత్రి బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ అరవిందబాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, ప్రధాన కార్యదర్శి పల్లెల నాగిరెడ్డి, పి.కోటేశ్వరరావు, పి.బ్రహ్మయ్య, పి.వీరయ్య, నల్లపాటి శ్రీనివాసరావు, తిరువీధుల వెంకటేశ్వర్లు, కుందేటి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరేపల్లిలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు

రొంపిచర్ల, జనవరి 9: మండలంలోని ఆరేపల్లిలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు డే అండ్ నైట్ మ్యాచ్‌లు ఈ నెల 14, 15, 16 తేదీల్లో జరుగుతాయని నిర్వాహకులు మంగళవారం తెలిపారు. 13వ తేదీ సాయంత్రం డ్రా తీయనున్నట్టు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.400, మొదటి బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు, తృతీయ బహుమతి రూ.7,500 అని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నెంబరు 9000174277ను సంప్రదించాలన్నారు.

## ఫాంలో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి పరిశీలన

రొంపిచర్ల, జనవరి 9: మండలంలోని దాసరిపాలెంలోని పందుల ఫారాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కాంతారావు మంగళవారం పరిశీలించారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కార్యక్రమం కింద ఈ ఫారాన్ని ఏర్పాటు చేశారు. ఈ పథకం కింద యూనిట్ ధర రూ.60 లక్షలు కాగా రూ.30 లక్షలు సబ్సిడీ రానున్నది. సబ్సిడీ మంజూరు కోసం ఫారాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహులు, ఏడీఏహెచ్ వెంకటేశ్వరనాయక్, వైద్యాధికారులు శ్రీకాంత్, సాయి మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన

ఈపూరు, జనవరి 9: ప్రతి ఒక్క ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దారు ఏవీ సుధాకర్ అన్నారు. మండలంలోని అంగలూరు, కొచ్చెర్ల గ్రామాలలో మంగళవారం ఈవీఎంల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడంపై అవగాహన కల్పించారు. మండలంలో 46 పోలింగ్‌బూత్‌లు ఉన్నాయని, అన్నింటినీ పరిశీలిస్తున్నామని తహసీల్దారు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, వీఆర్వోలు కే వెంకటేశ్, శ్రీరాములు ఉన్నారు.

## 12న అతిథి అధ్యాపకుల పోస్టులకు ఇంటర్వ్యూలు

వినుకొండ, జనవరి 9: స్థానిక శ్రీమతి గంగినేని కల్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న హిస్టరీ, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు అతిథి అధ్యాపకుల కోసం ఈ నెల 12న ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 9848328270 నంబరును సంప్రదించాలన్నారు.

## రామలింగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

వినుకొండ, జనవరి 9: పట్టణంలోని కొండపై ఉన్న గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థాన నిర్మాణానికి పట్టణానికి చెందిన పంచుమర్తి కోటేశ్వరరావు, ఆయన సతీమణి మేరిలు లక్షా 116 రూపాయలను పట్టణ అభివృద్ధి సేవా సంఘం కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం పంచుమర్తి శ్రీనివాసరావు, తులసీరామ్‌లను, కోటేశ్వరరావు కుటుంబసభ్యులను కమిటీ సభ్యులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తాం

● అంగన్‌వాడీలతో మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



ఈపూరులో అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు, వినుకొండలో అంగన్‌వాడీలకు భోజనం అందజేస్తున్న వెంకట్రావు

ఈపూరు, జనవరి 9: రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుందని అప్పుడు అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం జరుగుతుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద బొల్లాపల్లి, ఈపూరు మండలాల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న ధర్నాను మంగళవారం జీవీ ఆంజనేయులు సందర్శించి వారికి మద్దతు తెలిపారు. అనంతరం జీవీ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అంగన్వాడీలను మోసం చేశాడన్నారు. అంగన్వాడీలను భయపెట్టేందుకు ఎస్మా ప్రయోగించి భయపెడుతున్నారని, ఎవరూ భయపడవద్దన్నారు. తమ సమస్యలను చెప్పుకునేందుకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మహిళలు అని చూడకుండా దౌర్జన్యం చేయించడంతో పాటు సీఐటీయూ నాయకులపై దుర్భాషలాడడం చాలా బాధకరం అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, ఐనాల కోటేశ్వరరావు, ఈపూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు, బెల్లంకొండ సైదులు, మాజీ జడ్పీటీసీ కన్నయ్య, చాపల మల్లయ్య, నెల్లూరి శివరామయ్య, శాంతారావు, శ్రీకాంత్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### చెవిలో పూలతో నిరసన

వినుకొండ, జనవరి 9: అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక సురేష్‌మహల్ రోడ్డులో అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 29వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వినుకొండ, నూజెండ్ల మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు దీక్షాశిబిరానికి మంగళవారం చేరుకొని గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు చెవిలో పువ్వులు పెట్టిందని, కార్యకర్తలు చెవుల్లో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సమ్మెలో పాల్గొన్న కార్యకర్తలకు టీడీపీ సీనియర్ నాయకుడు, డీఎల్‌డీవో లగడపాటి వెంకట్రావుతో పాటు గంగినేని ఫౌండేషన్ చైర్మన్ గంగినేని రాఘవ, ఏడుకొండలు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేసి అంగన్‌వాడీలకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈవో జాన్‌సుందరరావు, ఆదిలక్ష్మి, బాలరాజ్, చంద్రమౌళి, షరీఫ్, మహమ్మద్‌ఖాన్, లక్ష్మీ, శ్రీదేవి, పద్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

● యడ్లపాడు: ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, ఎస్మా చట్టం అంగన్‌వాడీలకు వర్తించదని రాష్ట్ర మహిళా కార్యదర్శి రమాదేవి అన్నారు. అంగన్‌వాడీలు తమ డిమాండ్ల సాధనకోసం చేస్తున్న సమ్మె 29వ రోజైన మంగళవారం కూడా కొనసాగింది. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక పీఆర్ విజ్ఞానకేంద్రంలో సమావేశమై ప్రభుత్వ బెదిరింపులు, సమ్మె కొనసాగింపు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశానికి విచ్చేసిన రమాదేవి మాట్లాడుతూ సమ్మెను నిర్వీర్యం చేసేందుకు అంగన్‌వాడీల సేవలను అత్యవసర సేవలుగా ప్రకటించి ఎస్మా చట్టం వర్తింపచేస్తామంటూ జీవో నం.2ను ప్రభుత్వం జారీచేసిందని, అది అంగన్‌వాడీలకు ఎలా వర్తిస్తుందో ప్రభుత్వం చెప్పాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తోకల కోటేశ్వరరావు, పోపూరి సుబ్బారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: గ్రంథాలయం వద్ద దీక్షా శిబిరంలో అంగన్ వాడీలు నిరవధిక దీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు పోపూరి సుబ్బారావు మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమాన్ని ప్రభుత్వం అణిచివేయటానికి ప్రయత్నిస్తే అది మరింత బలపడుతుందన్నారు. ఐద్వా ప్రధాన కార్యదర్శి డీ రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎం.రాధాకృష్ణ, సంఘం అధ్యక్షురాలు జీ సావిత్రి, కే చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



యడ్లపాడులో ర్యాలీచేస్తున్న అంగన్‌వాడీలు

# కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రికి శ్రద్ధ లేదు

ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు



వినుకొండలో మోకాళ్లపై నిల్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు

వినుకొండటౌన్, జనవరి 9: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను కేటాయించడంలో ఉన్న శ్రద్ధ కార్మికుల సమస్యలపై లేదని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సమీపంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దీక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్మికులతో కలిసి మోకాళ్లపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. అనంతరం పట్టణంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సంపెంగుల అబ్రహం, మల్లికార్జున్, ఏసు, ఏసుపాదం, ఇశ్రాయేలు, నాగరాణి, కేశానుపల్లి రాములు, శారమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా చిలకలూరిపేటలో నిరవధిక సమ్మె చేస్తున్న మునిసిపల్ కార్మికులు మంగళవారం భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికుల సమ్మె 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ మాట్లాడుతూ జగన్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలనే తాము అమలు చేయమంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, మహిళా సమాఖ్య కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆవుల పోతురాజు, పెద నాగేశ్వరరావు, నాయుడు శివ కుమార్, బొంతా భగత్ సింగ్ పాల్గొన్నారు.



చిలకలూరిపేటలో భిక్షాటన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

## అభివృద్ధి చేసిన నాయకులనే ఆదరించాలి

● ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



శావల్యాపురంలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం, జనవరి 9: అధికారాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చేసిన నాయకులనే రానున్న ఎన్నికలలో ప్రజలంతా ఆదరించాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కనమర్లపూడి, శావల్యాపురం, మతుకుమల్లి గ్రామాల్లో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. తొలుత కనమర్లపూడిలో సచివాలయం, రైతుభరోసాకేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. కనమర్లపూడిలో ప్రారంభోత్సవానికి వేసిన ఫ్లెక్సీలు గుర్తు తెలియని వ్యక్తులు చింపివేయడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం శావల్యాపురంలో రైతుభరోసాకేంద్రం, సిమెంట్‌రోడ్డు, డ్రైనేజీలను ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద కొత్తగా పింఛన్లు మంజూరైన 107మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛన్లు అందజేశారు. అనంతరం మతుకుమల్లిలో సచివాలయం, రైతుభరోసాకేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు.

## సీఐగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణారెడ్డి

నరసరావుపేట లీగల్, జనవరి 9: మొదటి పట్టణ సీఐగా బదిలీపై వచ్చిన సీ కృష్ణారెడ్డి మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

## జాతీయ క్రికెట్ పోటీలకు వాగ్దేవి విద్యార్థి ఎంపిక



హస్సేన్‌ను అభినందిస్తున్న శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు

నరసరావుపేట టౌన్, జనవరి 9: నేషనల్ క్రికెట్ పోటీలకు వాగ్దేవి కళాశాల విద్యార్థి ఎస్కే హుస్సేన్ మహీఫ్ నేషనల్ క్రికెట్‌కు ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డిసెంబరు 6 నుంచి 8వరకు నరసరావుపేట డీఎస్ఏ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్‌లో గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఈ ఘనత సాధించారన్నారు. బీహార్‌లో జనవరి 14న జరిగే నేషనల్ మీట్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ఎస్కే హుస్సేన్ మహీఫ్‌ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్‌లు కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం క్రిష్ణారావు, పీపీ అచ్చుతరావు, పీడీ రాయల ఆంజనేయులు అధ్యాపకులు అభినందించారు.

## తంగిరాల భూములను పరిశీలించిన ఆర్డీవో శేషిరెడ్డి

నూజెండ్ల, జనవరి 9: మండలంలోని తంగిరాల రెవెన్యూ సర్వే నెంబరు 73లోని భూములను నరసరావుపేట ఆర్డీవో శేషిరెడ్డి మంగళవారం పరిశీలించారు. భూమి సాగుదారులకు, కొనుగోలు చేసుకున్న వారు, అమ్మిన వారు వేర్వేరుగా ఉండటంతో సమస్యాత్మకంగా మారింది. రికార్డులు పరిశీలించి భూమి స్థితిగతులను తెలుసుకొనేందుకు ఆర్డీవో పేర్కొన్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ జే మధుబాబు, సర్వేయర్ చండీరాణి, వీఆర్వో యోగయ్య తదితరులు ఉన్నారు.

## రీసర్వేలో అవకతవకలకు చర్యలు తీసుకోవాలి

వినుకొండటౌన్, జనవరి 9: మండలంలోని బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలో రీసర్వేలో జరిగిన భూమి కొలతల అవకతవకలపై చర్యలు తీసుకోవాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటా నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒకరి భూములు, ఒకరికి రాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ కోరారు.

## సమాన పనికి సమానవేతనం ఇవ్వాలి

● ఎస్ఎస్ఏ ఫెడరేషన్ జేఏసీ డిమాండ్

నరసరావుపేట టౌన్, జనవరి 9: సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని ఎస్ఎస్ఏ ఫెడరేషన్ జేఏసీ డిమాండ్ చేసింది. మంగళవారం పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఫెడరేషన్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో అమలు చేస్తున్న మనబడి, నాడు, నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక తదితర పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేసేది సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులే అన్నారు. ఆందోళనకు పౌరహక్కు ల సంఘం నాయకుడు శిఖినం చిన్న, ఏపీ మోడల్ స్కూల్ ఆవుట్ సోర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వీ పేరయ్య పీ రామకృష్ణ, పీ సాంబశివరావు, ఎస్కే అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలపై అవగాహన సదస్సు

నరసరావుపేట లీగల్, జనవరి 9: పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి ఏపీపీ బీ నరసింహారావు, అమరావతి సీఐ ఏపీ బ్రహ్మంలు పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.

## కొనసాగుతున్న న్యాయవాదుల విధుల గైర్హాజరు

నరసరావుపేట లీగల్, జనవరి 9: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు చేస్తున్న నిరసన కార్యక్రమాలు మంగళవారం కూడా కొనసాగాయి. కార్యక్రమంలో న్యాయవాద సంఘ అధ్యక్షుడు మేదరమెట్ల నాగేశ్వరరావు, న్యాయవాదులు ఎ.ఏడుకొండలు, అమూల్య, మోరా ప్రతాప్‌రెడ్డి, బోయిన పిచ్చేశ్వరరావు, కే విజయ కుమార్, కే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కేసులో నిందితుల అరెస్టు

నరసరావుపేట లీగల్, జనవరి 9: 40 సీసాల అక్రమ మద్యాన్ని కలిగి ఉన్న కేసులో నిందితులైన మండలంలోని పమిడిమర్రి గ్రామానికి చెందిన తోట భాగ్యమ్మ, కట్టుబడివారిపాలెంకు చెందిన మీరం కోటేశ్వరరావులను సోమవారం రాత్రి అరెస్టు చేసినట్టు నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ సురేంద్ర మంగళవారం తెలిపారు. నిందితులు ఒక్కొక్కరు అక్రమంగా 20 మద్యం సీసాలను కలిగి ఉండగా దాడి చేసి అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.

## ఏఎంరెడ్డి విద్యాసంస్థలలో సంక్రాంతి సంబరాలు

నరసరావుపేట టౌన్, జనవరి 9: స్థానిక ఏఎంరెడ్డి విద్యాసంస్థలలో మంగళవారం సంక్రాతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ, సంస్కృతి ప్రతిబింబించేలా ప్రతి ఏడాది సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ ప్రసాదరెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ బార్గవ్ భూషణ్ రావు, డిప్లొమో ప్రిన్సిపాల్ డాక్టర్ కే కృష్ణారెడ్డి, అకాడమిక్ డీన్ డాక్టర్ లక్ష్మి సురేఖ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాడ్మింటన్‌లో సాయి తిరుమల విద్యార్థుల విజయకేతనం

నరసరావుపేట రూరల్, జనవరి 9: స్థానిక సాయి తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బాడ్మింటన్ పోటీలలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ డా.వైవీనారాయణ తెలిపారు. అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బోరుగడ్డ జయ్‌కుమార్ సింగిల్స్ విభాగంలో ద్వితీయ స్థానం, డబుల్స్ విభాగంలో ఎస్కే రహమాన్, జయకుమార్ ద్వితీయస్థానంలో గెలుపొందారు. దీంతో జాతీయస్థాయి సౌత్‌జోన్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, వైస్‌చైర్మన్ బి.నాగేశ్వరరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ ఆర్ సత్యనారాయణ తదితరులు విద్యార్థులను అభినందించారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11226, 99854 11220
99852 07026

## టీడీపీ, జనసేన ప్రభుత్వ ఏర్పాటే బీసీల ఆకాంక్ష

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



జయహో బీసీ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి, జనసేన నాయకులు రాజా రమేష్ తదితరులు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 9: రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని బీసీలందరూ కోరుకుంటున్నారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేటలో తన నివాసం వద్ద మంగళవారం టీడీపీ, జనసేన పార్టీల బీసీ నాయకులతో కలసి జయహో బీసీ కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ బలహీన వర్గాల బలోపేతమే తెలుగుదేశం, జనసేన పార్టీల ఎజెండా అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ నాయకత్వానికి పుట్టిన ఇల్లు, వారి అభ్యున్నతికి అన్ని విధాలా తోడ్పాటునందించింది తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. ఇప్పుడు ఆయా వర్గాల్లో ఆర్థిక పరిపుష్టి, విద్య, రాజకీయ అవకాశాల్లో జనసేన కూడా కలసి పని చేస్తుందని, అందుకే ఈ రెండు పార్టీల కూటమితోనే తమ భవిష్యత్ బాగుంటుందని బలహీన వర్గాలు బాగా నమ్ముతున్నారన్నారు. ఈ క్రమంలోనే బీసీల జోలికి రావాలంటే భయపడేలా బీసీ రక్షణ చట్టం ప్రకటించారని ప్రత్తిపాటి తెలిపారు. రాబోయే టీడీపీ, జనసేన ప్రభుత్వంలో బీసీలకు చేపట్టబోయే కార్యక్రమాలను ప్రచార రథాల ద్వారా వివరిస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త తోట రాజా రమేష్, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ జాన్‌డేవిడ్ సేవలు ఆదర్శనీయం

● ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి



జాన్ డేవిడ్ విగ్రహం వద్ద ప్రసంగిస్తున్న మహంతి, పక్కనే జెస్సీ బాబు

చిలకలూరిపేట, జనవరి 9: పేదవర్గాల అభ్యున్నతి కోసం సేవలు అందించిన దివంగత డాక్టర్ ఎస్.జాన్‌డేవిడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు ఏఎంజీ, పార్‌కార్నర్, వేదా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ ఫౌండర్స్ డే(19వ వర్ధంతి)ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంజీ సంస్థ ప్రాంగణంలో జరిగిన సభలో మహంతి మాట్లాడుతూ ఆయన ఏర్పాటు చేసిన విద్యాసంస్థల్లో చదివిన వేలాది మంది విద్యార్థులు ఉన్నతస్థాయికి వెళ్లారని గుర్తు చేశారు. పేద వర్గాలకు వైద్య సదుపాయాలతో పాటు చిలకలూరిపేట పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు భారీ విరాళం అందించటం ద్వారా ఆయన ప్రజల మన్ననలను పొందారన్నారు. పార్‌కార్నర్స్ అధినేత జెసీఎస్ బర్నబస్ మాట్లాడుతూ ఆయన ఏర్పాటు చేసిన సంస్థల ద్వారా లక్షలాది మందికి సేవలు అందించగలిగారన్నారు. కాగా పట్టణంలోని రిజిస్టర్ కార్యాలయ సెంటర్‌లో ఉన్న జాన్ డేవిడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాగా రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న జాన్‌డేవిడ్ విగ్రహానికి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు, చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎం.రాధాకృష్ణలు వేర్వేరుగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంజీ డిప్యూటీ డైరెక్టర్ కెజియా మహంతి, డాక్టర్ జాన్ సులక్షన్, ఎడ్విన్ ఫ్రాన్సిల్ పాల్, మోజెస్ విల్సన్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో బాలుడి ఆత్మహత్య



రామావత్ లక్ష్మీ వెంకట నాయక్

చిలకలూరిపేట, జనవరి 9: పట్టణంలోని సుగాలీ కాలనీలో రామావత్ లక్ష్మీవెంకటనాయక్ (14) అనే బాలుడు ఆత్మహత్య చేసుకున్నట్టు అర్బన్ పోలీసులు మంగళవారం తెలిపారు. బాలుని ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని చనిపోయినట్టు పోలీసులు తెలిపారు. అతనికి మతిస్థిమితం సరిగా లేనికారణంగా ఆత్మహత్య చేసుకున్నట్టు మృతుని తల్లి మంగాబాయి అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవగాహన

చిలకలూరిపేట, జనవరి 9: పట్టణంలోని ఆరు పోలింగ్ కేంద్రాల్లో మంగళవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, వీవీ ప్యాట్‌ల ద్వారా ఓటింగ్ చేయటంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నమూనా ఈవీఎం, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌లను ప్రత్యక్షంగా ఓటర్లకు చూపి అనుమానాలను నివృత్తి చేశారు. స్వయంగా ఓటు వేసి వారికి అవగాహన కల్పించారు. మునిసిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ రెవెన్యూ అధికారులు షేక్ జమీర్, రమేష్, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని బీఎల్‌వోలు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నేడు 'డయల్ యువర్ డీఎం'

చిలకలూరిపేట, జనవరి 9: చిలకలూరిపేట ఆర్టీసీ డిపోకు సంబంధించిన సూచనలు, సలహాలు డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో బుధవారం 11 గంటల నుంచి 12 గంటల వరకు తెలియజేయాలని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.రాంబాబు మంగళవారం తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రయాణికులు ఫోన్ నెంబరు 9959225427కు తెలియజేయాలని ఆయన కోరారు.

● వినుకొండ: డిపోలో ఈ నెల 10వ తేదీ ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమంకు 9959225431 ఫోన్ చేయాలని ఆర్టీసీ డీఎం కోటేశ్వరరావునాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పారిశుధ్యం క్షీణించే విష జ్వరాలు: రాధాకృష్ణ

నాదెండ్ల, జనవరి 9: గ్రామాల్లో పారిశుధ్యం క్షీణించటంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎం.రాధాకృష్ణ ఆరోపించారు. మండలంలోని తూబాడులో ఇద్దరు చిన్నారులు అనారోగ్యంతో మృతి చెందటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోళ్ళమూడి స్టీఫెన్‌పాల్ కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థల బలోపేతానికి కృషి చేయాలి

● శావల్యాపురం మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకాయమ్మ

శావల్యాపురం, జనవరి 9: రైతు ఉత్పత్తిదారుల సంస్థలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు నిరంతరం కృషిచేయాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు గంజినబోయిన వెంకాయమ్మ అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వెలుగు ఏపీఎం గుమ్మడిల్లి వాసుబాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయశాఖ రాయితీలు, యంత్ర పరికరాలు, హార్టికల్చర్, ఉపాధిహామీ పథకం తదితర అంశాలపై బోర్డు ఆఫ్ డైరెక్టర్లు గ్రామాలలోని రైతులకు విస్తృతస్థాయి అవగాహన కల్పించి వారు సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. 15 నుంచి 19మంది రైతులు ఎఫ్‌పీవో గ్రూపులుగా ఏర్పాటై బ్యాంక్‌ఖాతాలు ఏర్పాటు చేసుకొని రుణాలు పొందవచ్చని, ప్రతినెలా పొదుపు చెల్లించుకొంటూ వీఏవోలతో పుస్తకాలలో నమోదు చేయించుకోవాలన్నారు. మండల సమాఖ్య ట్రెజరర్ కుమారి, ఎఫ్‌పీవో అధ్యక్షురాలు బాలకోటమ్మ, సీసీలు ఖాజా, బేబీరాణి, రమాదేవి, రాధ, అకౌంటెంట్ వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాత వాహనాల విడి భాగాలు వేలం

నరసరావుపేట లీగల్, జనవరి 9: పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న పోలీసు వాహనాలకు సంబంధించి వాడి తీసివేసిన సామాన్లను బుధవారం ఉదయం 10:30 గంటలకు నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న మోటారు వాహన కార్యాలయంలో వేలం వేయనున్నట్టు జిల్లా పోలీసు కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆసక్తి గల వారు ఈ వేలంలో పాల్గొనాలని కోరారు.